జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :222 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 22 మే 2026

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ Tv చానెల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను
జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్ UM TV
Contact : 94401 40418, 63038 17489



2లో..

సమస్యలు ప్రస్తావిస్తే వ్యక్తిగత
## దూషణలా?
ధాన్యం సకాలంలో కొనుగోలు చేయడంలో విఫలం
ఇసుక అక్రమ రవాణా చేస్తున్నదెవరో చెప్పాలి
మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ సవాల్



2లో..


# హైబ్రిడ్ విధానంలో టిడిపి మహానాడు

19 తీర్మానాలకు పోలిట్ బ్యూరో ఆమోదం

టిడిపి అధినేత చంద్రబాబు వెల్లడి

## 'స్త్రీ శక్తి' థీమ్‌తో 2026 మహానాడు నిర్వహణ

ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా చర్చ
పెట్టుబడులు, యువతకు అవకాశాలపైనా ప్రస్తావన
టిడిపి పోలిట్ బ్యూరోలో పలు అంశాలపై చర్చ



అమరావతి: 2026 మహానాడును 'స్త్రీ శక్తి' థీమ్‌తో నిర్వహించాలని పొలిట్‌బ్యూరో టిడిపి నిర్ణయించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడారు. టీడీపీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు మహిళా సంక్షేమం కోసం చేపట్టిన పథకాలు, మహిళల భాగస్వామ్యంతో అమలు చేసిన కార్యక్రమాలను మహానాడు వేదికగా ప్రజలకు తెలియజేయాలని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సూచించారు. మహిళల భాగస్వామ్యంతోనే ప్రతి సంక్షేమ పథకాన్ని రూపొందించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు, యువతకు కల్పిస్తున్న ఉపాధి అవకాశాలపై మహానాడులో సమగ్ర చర్చ జరగాలని దిశానిర్దేశర చేశారు.తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సమావేశం గురువారం మంగళగిరిలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగింది. నూతన కార్యవర్గం, పొలిట్‌బ్యూరో నియామకం తర్వాత తొలిసారి ఈ భేటీ జరిగింది. ఈ సమావేశానికి వర్చువల్‌గా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ఈ భేటీలో మహానాడు నిర్వహణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మహానాడు వేదికగా చేపట్టాల్సిన తీర్మానాలు, పార్టీ భవిష్యత్తు కార్యాచరణ, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రచారంపై విస్తృతంగా చర్చించారు. ఈసారి మహానాడులో మొత్తం 20 కీలక తీర్మానాలను ప్రవేశపెట్టాలని పొలిట్‌బ్యూరో నిర్ణయించింది. వీటిలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన 10 తీర్మానాలు, తెలంగాణకు సంబంధించిన 4 తీర్మానాలు, అండమాన్‌కు సంబంధించిన ఒక తీర్మానం, ఉమ్మడి అంశాలపై
4 తీర్మానాలు, రాజకీయ తీర్మానాలు ఉండనున్నాయి. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పెట్టుబడులు, మహిళా సాధికారత వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న లబ్దిని మరోసారి ప్రజల్లోకి తీసుకెళ్లేలా మహానాడును నిర్వహించాలని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.




## ఎబోలా వైరస్ విజృంభణ



2లో..

చంద్రబాబు సిఎంగా ఉండడం
## ఎపి దురదృష్టం

మావిగన్ పేరు చెబితే మూకుమ్మడి దాడులా
ఇప్పటికే అమరావతికి రూ.47,387 కోట్లు అప్పు
స్కామ్‌ల కోసం రాష్ట్ర ప్రజల వెన్ను విరుస్తున్న బాబు
పెట్రో, డీజిల్ కొరతతోనూ ప్రజలకు చంద్రబాబు మోసం
మీడియా సమావేశంలో మండిపడ్డ వైఎస్ జగన్

అమరావతి అయితే జీరో నుంచి మొదలుపెట్టాలి. చంద్రబాబు స్కామ్‌ల కోసం ఏపీని ఇబ్బంది పెడుతున్నారు. ప్రజలకు కూడా మావిగన్‌కు మద్దతు పలికారు. అది తట్టుకోలేక చంద్రబాబు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. మంత్రులతో కూడా బూతులు మాట్లాడిస్తున్నారు.



2లో..

## ఘనంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

కంచి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి రాక
పుణ్యస్నానాలు ఆచరించిన మంత్రులు సురేఖ, శ్రీధర్ బాబు



తెలుగు రాష్ట్రాల్లో
## నిప్పుల వాన

ఎండల తీవ్రతతో రికార్డు ఉష్ణోగ్రతలు
పిడుగురాళ్లలో 48.1ముత్తారం లో 46.5 డిగ్రీలు నమోదు

48 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతల భయానికి జనాలు ఇళ్ల నుంచి బయటకు అడుగు పెట్టలేని పరిస్థితి నెలకొంది. చుట్టూ వివిధ భారీ పరిశ్రమలు ఉండటంతో మిగతా ప్రాంతాల కంటే గోదావరిఖనిలో ఎండ దగడు ప్రమాద స్థాయిలో ఉండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

2లో..

ఎడిటర్ : సి. శేఖర్ యం

# చంద్రబాబు సిఎంగా ఉండడం ఎపి దురదృష్టం



అమరావతి:చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండటం ఏపీ చేసుకున్న దురదృష్టమని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. ఏపీకి రాజధాని లేకుండా చేస్తున్నారని ఆరోపించారు.
మావిగన్ అంటే బాబుకు గుండె ఆగిపోయేలా ఉంది. చంద్రబాబు నిర్ణయాలతో భవిష్యత్‌లో కూడా రాజధాని లేకుండా చేస్తున్నారని వైఎస్ జగన్ మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ గురువారం మీడియాతో మాట్లాడుతూ..'చంద్రబాబు కారణంగా ఏపీ ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. ఇచ్చిన హామీలకు వెన్నుపోటు పొడిచారు. అమరావతిలో రోడ్లు, నీరు, డ్రైనేజీ, మౌలిక సదుపాయాలకే రూ.2లక్షల కోట్లు ఖర్చు అవుతుంది. ఆచరణ సాధ్యం కాదని తెలిసినా అమరావతిపై ముందుకు వెళు _న్నారు. స్కామ్‌ల కోసమే చంద్రబాబు ముందుకెళ్తున్నారు. ఇప్పటికే అమరావతికి రూ.47,387 కోట్లు అప్పు చేశారు. ఖజానా నుంచి రూ.9200 కోట్లు ఖర్చు చేయబోతున్నారు. స్కామ్‌ల కోసం రాష్ట్ర ప్రజల వెన్ను విరుస్తున్నారు. ప్రశ్నిస్తే చంద్రబాబుకు బీపీ పెరుగుతోంది. రాష్ట్రానికి రాజధాని ఉండాలనే మావిగన్‌ను ప్రతిపాదించాం. రాష్ట్ర పరిస్థితుల దృష్ట్యా మావిగన్‌ను ప్రత్యామ్నాయంగా చూపించాం అన్నారు. అమరావతి అయితే జీరో నుంచి మొదలుపెట్టాలి. చంద్రబాబు స్కామ్‌ల కోసం ఏపీని ఇబ్బంది పెడుతున్నారు. ప్రజలకు కూడా మావిగన్‌కు మద్దతు పలికారు. అది తట్టుకోలేక చంద్రబాబు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. మంత్రులతో కూడా బూతులు మాట్లాడిస్తున్నారు. రూ.1200 కోట్లతో అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్ ఉన్నా మళ్లీ అన్నీ కొత్తగా కడతానంటున్నారు. కొత్తగా నిర్మిస్తున్న 5 బిల్డింగ్‌ల నిర్మాణం పేరుతో చంద్రబాబు దోపిడీ చూస్తే ప్రజలు నివ్వెరపోతున్నారు. భవన డిజైన్లకే రూ.401 కోట్లు. ఈ ఐదు బిల్డింగులకు అయ్యే మొత్తం ఖర్చు రూ. 10,665 కోట్లు.. అంటే ప్రస్తుతం చదరపు అడుగుకు రూ.20,427?. వాటి ఫర్నీచర్, ఇంటీరియర్ ఇంకా అదనపు ఖర్చులన్నమాట.. అంటే చదరపు అడుగుకు రూ.30 వేలు దాటుతుందన్న మాట. మళ్లీ ఇవే నిర్మాణాలకు కొత్త టెండర్లు పిలిచారు.. కానీ, పాత వాళ్లకే ఇచ్చారు. ÷వ్‌స్టార్ హోటల్స్‌కు కూడా చదరపు అడుగు రూ.4,500 లోపే!. తెలంగాణలో రూ.615 కోట్లతో కేసీఆర్ సచివాలయం కట్టారు. మన సెక్రటేరియట్‌కు మాత్రం ఇంత ఖర్చా? ఎందుకు?. కొత్త అసెంబ్లీ, కొత్త హైకోర్టు అంటూ మళ్లీ భారీగా ఖర్చు చేయబోతున్నారు. ఇదంతా విచ్చలవిడిగా చేస్తున్న దోపిడీనే' అని తెలిపారు. ప్రతిపక్ష పార్టీగా గత రెండేళ్లుగా తాము ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రశ్నిస్తున్నామని జగన్ తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్‌తో పాటు మొత్తం 143 హామీల అమలు గురించి ప్రజలు కూడా సమాధానం కోరుతున్నారని అన్నారు. పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని చంద్రబాబు నిలబెట్టుకోలేదని జగన్ విమర్శించారు. 2014-19 మధ్య కాలంలో కోవిడ్ వంటి క్లిష్ట పరిస్థితులు లేకపోయినా, 2015 ఫిబ్రవరిలో లీటర్‌కు రూ.4 చొప్పున పెట్రోలు, డీజిల్‌పై అదనపు భారం మోపారని గుర్తు చేశారు. అయితే తమ ప్రభుత్వ హయాంలో కోవిడ్ వంటి విపత్కర పరిస్థితులు ఉన్నప్పటికీ, చంద్రబాబు పెంచిన దానికంటే కేవలం ఒక్క రూపాయి మాత్రమే అదనంగా పెంచామని జగన్ పేర్కొన్నారు. ఆ సమయంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ తీవ్ర విమర్శలు చేశారని అన్నారు.
ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే పెట్రోలు, డీజిల్‌పై ఉన్న పన్నులను తగ్గించి ధరలు తగ్గిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని జగన్ గుర్తు చేశారు. అదే విషయాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో కూడా పొందుపరిచారని అన్నారు. ప్రస్తుతం పెట్రోలు, డీజిల్‌పై ఇప్పటికే రూ.4 వరకు అదనపు భారం పెరిగిందని ఆరోపించిన జగన్, చంద్రబాబు గతంలో చెప్పిన మాటల ప్రకారం ఇప్పుడు లీటర్‌కు కనీసం రూ.8 తగ్గించాలి కదా అని ప్రశ్నించారు. ఃూష్ట్రంలో ఇటీవల ఏర్పడిన పెట్రోలు, డీజిల్ కొరతపై కూడా జగన్ తీవ్ర విమర్శలు చేశారు. ఏప్రిల్ చివరి వారంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెట్రోలు బంకుల వద్ద బారులు తీరారని గుర్తు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల అవసరాలు తీర్చాల్సిన ముఖ్యమంత్రి, అమరావతి కాంట్రాక్టర్లకు
రిటైల్ అవుట్‌లెట్ల నుంచి పెట్రోలు, డీజిల్ ఇవ్వాలని కేంద్రానికి లేఖ రాయడం దారుణమని జగన్ వ్యాఖ్యానించారు. బల్క్‌లో డీజిల్ కొనుగోలు చేస్తే ధర రూ.150 పైగా ఉంటుందని, కానీ రిటైల్ ధర రూ.101 మాత్రమే ఉండటంతో కొందరికి లాభం చేకూర్చే ప్రయత్నం జరిగిందని ఆరోపించారు. వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం కూడా స్పందించిందని జగన్ తెలిపారు. రిటైల్ అవుట్‌లెట్ల నుంచి కమర్షియల్ అవసరాలకు ఇంధనం వాడకూడదని కేంద్రం స్పష్టం చేస్తూ రాష్ట్రానికి లేఖ రాసిందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై స్పందించకుండా సంక్షోభ సమయంలో కూడా స్కామ్‌లకు పాల్పడుతున్నారని ప్రభుత్వం పై జగన్ విమర్శలు గుప్పించారు.

# ఎబోలా వైరస్ విజృంభణ




న్యూఢిల్లీ:ఆఫ్రికాలో ఎబోలా వైరస్ విజృంభిస్తోంది. ముఖ్యంగా కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ వంటి దేశాల్లో పరిస్థితి తీవ్రంగా ఉంది. ఈ పరిణామాల నడుమ దిల్లీ వేదికగా ఈ నెల 28-31 తేదీల మధ్య జరగాల్సిన 'ఇండియా- ఆఫ్రికా ఫోరమ్ సమిట్' వాయిదా పడింది. భారత్, ఆఫ్రికన్ యూనియన్ కలిసి ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు విదేశాంగశాఖ వెల్లడించింది. కొత్త తేదీలను పరస్పర సంప్రదింపుల ద్వారా ఖరారు చేస్తామని తెలిపింది. ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రజారోగ్యానికి సంబంధించి విపత్కర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సమస్య పరిష్కారానికి ఆఫ్రికా సీడీసీ, సంబంధిత సంస్థలకు మద్దతు ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉందని విదేశాంగశాఖ పేర్కొంది. మరోవైపు.. ఎబోలా వైరస్ వ్యవహారంలో దిల్లీ ఎయిర్‌పోర్టు అధికారులు కీలక అడ్వైజరీ జారీ చేసిన విషయం తెలిసిందే. కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ నుంచి వచ్చే ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జ్వరం, తలనొప్పి, నీరసం, కండరాల నొప్పులు తదితర సమస్యలు కనిపిస్తే వెంటనే ఎయిర్‌పోర్టు వైద్యసిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎబోలా కారణంగా ఇప్పటివరకు 139 మంది మృతి చెందారు. దాదాపు 600 అనుమానిత కేసులను గుర్తించారు. కాంగోలో వైరస్ వ్యాప్తిని ఎదుర్కొనేందుకు తమకు మరింత సామగ్రి, సిబ్బంది అవసరమని అధికార వర్గాలు, సహాయక బృందాలు కోరాయి. మొదటి మరణం నమోదైన బునియా ప్రాంతానికి దాదాపు 20 టన్నుల సహాయ సామగ్రిని తరలించినప్పటికీ.. ఐసొలేషన్ గదుల కొరత కారణంగా వైద్యులు సాధారణ వార్డుల్లోనే ఎబోలా అనుమానిత రోగులకు చికిత్స అందిస్తున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వాన



హైదరాబాద్/విజయవాడ: ఎండలు ఠారెత్తిస్తున్నాయి. ఎండల తీవ్రతతో తెలుగు రాష్ట్రాలు నిప్పుల కుంపటిని తలపిస్తున్నాయి. ఏపీ, తెలంగాణలో ఉష్ణోగ్రతలు మరింత పెరిగాయి. అంతకంతకూ ఎండ తీవ్రత పెరిగిపోయి రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రజలు బయటకు అడుగుపెట్టాలంటేనే బాబోయో ఎండ అనే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఆకాశం నుంచి నిప్పుల వర్షం కురిపిస్తున్నాడా అన్నట్లుగా ఉష్ణోగ్రతలు రోజురోజుకూ రికార్డు స్థాయిలో పెరుగుతున్నాయి. గురువారం రాష్ట్రంలో పలుచోట్ల రికార్డు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏపీలో అత్యధికంగా పిడుగురాళ్లలో 48.1, తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా ముత్తారంలో 46.5, సూర్యాపేట జిల్లా మునగాలలో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మార్కాపురం జిల్లా కనిగిరిలో అత్యధికంగా 48.3 డిగ్రీలు నమోదు కాగా, కృష్ణా జిల్లా కంకిపాడులో 47.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏలూరు జిల్లా చింతలపూడిలో 47.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు, పల్నాడు జిల్లా అచ్చంపేటలో 47.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు, ఎన్టీఆర్ జిల్లా నందిగామలో 47.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు, ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లలో 46.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు, బాపట్ల జిల్లా ఇంకొల్లులో 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యాయి. ఏపీలోని వేటపాలెం (బాపట్ల), నందివాడ (కృష్ణా)ల్లో 47.6 డిగ్రీలు, ఎన్టీఆర్ జిల్లా తొర్రగుడిపాడు, ప్రకాశం జిల్లా అద్దంకిలో 47.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఏలూరు జిల్లా అల్లిపల్లిలో 47.3 డిగ్రీలు, నందనమారెళ్ల (మార్కాపురం)లో 46.6, కూనవరం (పోలవరం)లో 46.5, కావలి (శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు)లో 46.4, తెనాలి (గుంటూరు)లో 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలోని 18 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. 20 జిల్లాల్లోని 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సోమవారం వరకు ఎండల తీవ్రత కొనసాగనుందని అధికారులు తెలిపారు. తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లిలో 46.4, మహబూబాబాద్ జిల్లా కురవిలో 46.3, ఆదిలాబాద్ జిల్లా జైనథ్‌లో 46.2, సిద్ది‌పేట జిల్లా అక్కన్నపేట్‌లో 46.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలోని 20 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలు దాటాయి. భానుడి భగభగలతో జనం ఇంటి నుంచి కాలు బయట పెట్టడానికి భయపడుతున్నారు. ఏమైనా అత్యవసర
పరిస్థితి ఎదురైనా ఎండలకు హడలిపోతున్నారు. గత వారం నుంచి ఉదయం మొదలు కొని సాయంత్రం వరకూ తీవ్రమైన ఉక్కపోతతో పాటు సెగలు కక్కే ఎండే కనిపిస్తూ ఉండటంతో సాధారణమైన పనులు చేసుకోవడానికి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. వృద్ధులు, అనారోగ్య
సమస్యలు ఉన్నవారు ఈ ఎండలకు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. ఏసీలు ఉన్న వారు ఏసీ చాటను, ఫ్యాన్లు ఉన్నవారు ఫ్యాన్ల మాటునే సేద తీరుతూ ఊపిరి పీల్చుకుంటున్నారు. సాయంత్రం ఆరు దాటితే గానీ ఎండ తీవ్రత తగ్గకపోవడంతో ఈ ఎండల నుంచి ఎప్పుడు ఉపశమనం పొందుతామా అని ఎదురుచూస్తున్నారు ప్రజలు.

# కొనుగోలు కేంద్రాల్లో మరణమృదంగం

హైదరాబాద్: పంట కొనుగోళ్ల సంక్షోభంపై ఎన్నాళ్లీ మొద్దునిద్ర ముఖ్యమంత్రి గారూ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కేబినెట్ మీటింగ్‌లోనైనా కళ్లు తెరవండి అని హితవు పలికారు. రైతుల ప్రాణాలు పోతున్నా.. పంటలు కొనరా..? కొనుగోలు కేంద్రాల్లో కుప్పకూలుతున్నా కనికరించరా అని మండిపడ్డారు. ధాన్యం తగలబెట్టుకుంటున్నా తండ్లాట తీర్చరా అని ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు.కొనుగోలు కేంద్రాల్లో ఈ మరణ మృదంగ మేంటని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రంలో రోడ్డెక్కని రైతు లేడు.. రాస్తారోకో జరగని రహదారి లేదని అన్నారు. ఇవాళ బూతులు తిడుతున్న రైతులే.. రేపు వాతలు పెడతారని హెచ్చరించారు. కాంటా పెట్టని కాంగ్రెస్ సర్కారుకు రైతు చేతిలోనే కౌంట్ డౌన్ మొదలైందని అన్నారు. రైతుకు రక్షణగా కేసీఆర్ అమలుచేసిన ఒక్కో పథకానికి గత రెండేన్నరేళ్లుగా పాతరేసిన మీరు మీ చేతకానితనంతో అన్నదాత వెన్నువిరిచారు.ఇవాళ మీ అరాచక పాలన ఆనవాళ్లు పరాకాష్టకు చేరాయి. అష్టకష్టాలు పడి పండించిన పంటను కొనే దిక్కులేక రెండునెలలుగా రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఆర్తనాదాలు చేస్తున్నారు. చేతకాని మీ సర్కారు నిర్వాకం వల్ల తెలంగాణ వ్యాప్తంగా ఏ మూలన చూసినా ఈరోజు రైతులు నిత్యం ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలతో హోరెత్తిస్తున్నారు. పంట అమ్ముకుందామనే ఆశతో వచ్చిన రైతులు రోజుల తరబడి పడిగాపులు పడలేక కొనుగోలు కేంద్రాల్లోనే గుండెపగిలి కుప్పకూలుతున్నా మీ సర్కారుకు చీమకుట్టినట్టు కూడా లేదు. 70 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టడంలో మీకున్న శ్రద్ధలో ఒక్క శాతం రైతులపై పెట్టి ఉంటే ఈ దుస్థితి వచ్చేది కాదన్నారు. మీ కుర్చీని కాపాడుకోవడానికి ఢిల్లీకి మూటలు మోయడం తప్ప రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనాలన్న సోయి మాత్రం మీలో కనిపించడం లేదు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల వద్ద దాదాపు పదిమంది రైతులు వడదెబ్బకు తోడు సర్కారు చేసిన ద్రోహానికి తమ నిండు ప్రాణాలు కోల్పోయారు. ధాన్యం కుప్పలు మీ అసమర్థతకు ప్రత్యక్ష సాక్ష్యాలు. విలువైన భూములను తెగనమ్మి వేలకోట్లు దోచుకోవాలన్న ఉత్సాహం తప్ప రైతుల పంటలను కొనాలన్న ధ్యాస మీలో ఏమాత్రం కనిపించడం లేదు. వరంగల్ నుంచి ఖమ్మం దాకా అనేక జిల్లాల్లోని కొనుగోలు కేంద్రాల్లో రోజుకు కనీసం ఒక్కటంటే ఒక్క లారీ లోడ్ కూడా ఎత్తడం లేదు. చివరికి గన్నీ బ్యాగు కోసం రైతులే 50 రూపాయల చొప్పున డిపాజిట్ చేసే దుస్థితి తెచ్చినందుకు మీరు, మీ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలి.అన్నదాతలు అడుగడుగడునా పడిగాపులు పడుతుంటే వాటిని వదిలేసి, పర్యాటక వారోత్సవాలు నిర్వహించాలన్న మీ సర్కారుకు ప్రాధాన్యతలే కాదు, చివరికి సోయి కూడా లేదని తేలిపోయింది.కేసీఆర్ హయాంలో మూడు నెల ముందు నుంచే పంటల కొనుగోలు ప్రణాళికలను పకడ్బందీగా అమలుచేసే వారు. గన్నీ బ్యాగుల నుంచి మొదలుకుని రైతుల ఖాతాల్లో పంట డబ్బులు సకాలంలో జమ అయ్యేదాకా నిరంతర సమీక్షలతో పర్యవేక్షించేవారు. కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షాల నుంచి తమ పంటను కాపాడుకునేందుకు చివరికి టార్పాలిన్లు కూడా సమకూర్చలేని మీ కాంగ్రెస్ సర్కారు ఉండి రైతులకు ఏం ప్రయోజనం అన్నారు.

## మణుగూరు-రామగుండం రైల్వే లైన్ కు ఆమోదం?



న్యూఢిల్లీ: తెలంగాణ రాష్ట్రంలో రవాణా రంగాన్ని సరికొత్త ఎత్తుకు తీసుకెళ్లేలా కేంద్ర ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న కీలకమైన మణుగూరు-రామగుండం కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టుకు ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ అధికారికంగా ఆమోదముద్ర వేసింది. దాదాపు రూ. 5,818.45 కోట్ల భారీ అంచనా వ్యయంతో నిర్మించతలపెట్టిన ఈ ప్రాజెక్టును పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యం పద్ధతిలో చేపట్టనున్నారు. ఈ కొత్త లైన్ అందుబాటులోకి వస్తే తెలంగాణలోని మారుమూల గిరిజన ప్రాంతాలకు రైల్వే సౌకర్యం దక్కడంతో పాటు, ప్రముఖ పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులకు పెద్ద ఉపశమనం లభించనుంది. మొత్తం 207.8 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్న ఈ సరికొత్త రైల్వే లైన్ మంథని, భూపాలపల్లి, తాడ్వాయి, గోపాలరావుపేటలతో పాటు ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర జరిగే మేడారం మీదుగా వెళ్లనుంది. ప్రస్తుతం మణుగూరు నుండి రామగుండం వెళ్లాలంటే భద్రాచలం రోడ్ (కొత్తగూడెం), కాజీపేట మీదుగా చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. కానీ, ఈ కొత్త లైన్ పూర్తయితే మణుగూరు-రామగుండం మధ్య ఏకంగా 90 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. దీనివల్ల ప్రయాణికులకు సమయం, డబ్బు భారీగా ఆదా అవుతాయి. మేడారం సమ్మక్క-సారలమ్మ
జాతరతో పాటు, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వెళ్లే భక్తులకు కనెక్టివిటీ మరింత సులభతరం కానుంది. ఈ ప్రాజెక్ట్ ముఖ్యంగా ములుగు, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని వెనుకబడిన మారుమూల గిరిజన ప్రాంతాలకు ఒక పెద్ద వరంగా మారబోతోంది. దశాబ్దాలుగా రైలు ముఖం చూడని ఎన్నో గ్రామాలకు ఈ లైన్ ద్వారా రైల్వే కనెక్టివిటీ లభిస్తుంది. కేవలం ప్రయాణికులకు మాత్రమే కాకుండా, ఈ ప్రాంతంలో లభించే బొగ్గు, ఖనిజాలు, ఎరువులు , ఇతర పారిశ్రామిక సరుకు రవాణాకు ఈ రైల్వే లైన్ అత్యంత కీలకంగా మారనుంది. దీనివల్ల సింగరేణి బొగ్గు గనుల రవాణా మరింత వేగవంతం కానుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు పనులను వేగంగా పూర్తి చేసేందుకు రైల్వే శాఖ సరికొత్త ప్లాన్ సిద్ధం చేసింది. డీపీఆర్ తయారీ, భూసేకరణ, వివిధ ప్రభుత్వ శాఖల నుండి అనుమతులు తీసుకునే బాధ్యతలను రైల్వే శాఖ చూసుకుంటుంది. అయితే, ప్రాజెక్ట్ నిర్మాణం , నిధుల సమీకరణ పనులను ప్రైవేట్ భాగస్వామ్య సంస్థకు అప్పగిస్తారు. దీనికోసం రైల్వే శాఖ త్వరలోనే టెండర్లను ఆహ్వానించనుంది. ఈ ప్రాజెక్ట్ టైమ్‌లైన్ ప్రకారం.. మొదటి ఏడాదిలో పూర్తిగా భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసి, ఆ తర్వాత నాలుగు సంవత్సరాల్లో అంటే మొత్తం ఐదేళ్ల వ్యవధిలో ఈ కొత్త రైల్వే లైన్‌ను అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇదిలావుంటే కేంద్ర రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గురువారం ఢిల్లీలో కలిశారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు చర్చించారు. తెలంగాణలో రైల్వేప్రాజెక్టుల పురోగతి, కొత్త ప్రాజెక్టులు, ఎలక్ట్రిఫికేషన్ తదితర ప్రాజెక్టులపై మాట్లాడారు. ఈ సమావేశంలో తెలంగాణలోని 42 ప్రధాన రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులకు సంబంధించి వివరంగా చర్చించారు. హైదరాబాద్ నగరంతో పాటుగా, చుట్టుపక్కల ప్రాంతాల ప్రయాణికులకు కీలకమైన రవాణా సౌకర్యంగా ఉన్న విషయంపై మాట్లాడారు. టైమింగ్స్ రెగ్యులరైజేషన్, సౌకర్యాలను మరింత మెరుగు పరిచేలా చొరవ తీసుకోవాలని తాను కోరానని.. దీనికి కేంద్ర రైల్వేమంత్రి సానుకూలంగా స్పందించారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి తదనుగుణంగా ఎంఎంటిఎస్ మెరుగుపరచడం కోసం చర్యలు తీసుకుంటామని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో కొత్త రైల్వేలైన్లు, హైస్పీడ్ రైల్ కారిడార్ పనుల పురోగతి తదితర అంశాలు కూడా ఈ సమావేశంలో చర్చకు వచ్చాయని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో తెలంగాణలో రైల్వేల అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి అంకితభావంతో పనిచేస్తోందని వెల్లడించారు. రానున్న రోజుల్లోనూ రైల్వేనెట్‌వర్క్ పెంచడం, ప్రజలకు సౌకర్యాల అభివృద్ధిలో పూర్తి సహకారం ఉంటుందని రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు.

## ఎపిలో భారీ పెట్టుబడలుపై బాబు ఫోకస్

అమరావతి: విశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో ఒప్పందాలు, రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ)లో ఆమోదించిన ప్రాజెక్టులపై మంత్రుల కమిటీతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. నారా లోకేశ్ నేతృత్వంలోని కమిటీకి ఎంవోయూలు, ప్రాజెక్టుల పురోగతిపై సీఎం దిశానిర్దేశం చేశారు. ఎస్ఐపీబీ ద్వారా ఇప్పటికి రూ.11.47 లక్షల కోట్ల పెట్టుబడులతో 282 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపామని చంద్రబాబు గుర్తుచేశారు. వీటిలో 114 ప్రాజెక్టులు గ్రౌండ్ అయినట్టు సీఎంకు మంత్రుల కమిటీ ఛైర్మన్ నారా లోకేశ్ వివరించారు. భాగస్వామ్య సదస్సులో ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టులకు అనుమతులు, భూ కేటాయింపులతో పాటు మిగిలిన ప్రాజెక్టులు గ్రౌండింగ్‌కు వెళ్లేలా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. రాష్ట్ర అభివృద్ధికి ఇవి కీలక మైలురాళ్లుగా నిలుస్తాయని సీఎం పేర్కొన్నారు. పెట్టుబడిదారులతో కుదిరిన ఒప్పందాలు కేవలం పత్రాలకే పరిమితం కాకుండా అమలు చేసేలా చర్యలు చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. విశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో కుదిరిన ఎంఓయూలకు సంబంధించిన ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు మంజూరు చేయాలని, అవసరమైన భూ కేటాయింపులు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు ఆదేశించారు. ప్రాజెక్టులు త్వరగా గ్రౌండింగ్ దశకు చేరి పరిశ్రమలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావడం మాత్రమే కాకుండా, అవి వేగంగా అమలై యువతకు ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం చంద్రబాబు తెలిపారు. పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# కార్మికులకు ప్రభుత్వం శుభవార్త




హైదరాబాద్: కార్మికులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. కనీస వేతనాలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక విషయాలను వెల్లడించారు. కార్మికుల కనీస వేతనాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో 1.11 కోట్ల మంది కార్మికులు నష్టపోయా రని.. అందుకే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీని నియమించామని అన్నారు. సబ్ కమిటీ నివేదించిన అంశాలపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తరఫున
శుభాకాంక్షలు. కార్మికులను నాలుగు కేటగిరీలుగా చేశాం. అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్‌గా విభజించాం. వర్క్ జోన్లను మూడు భాగాలుగా విభజించాం. జోన్-1లో మున్సిపల్ కార్పొరేషన్స్, జోన్-2లో మున్సిపాలిటీలు, జోన్-3లో గ్రామీణ ప్రాంతాలను తీసుకుని కనీసవేతనం నిర్ణయించాం అన్నారు. అన్‌స్కిల్డ్ కేటగిరీలో కనీస వేతనాన్ని రూ.12,750 నుంచి రూ.16 వేలకు పెంచాం. సెమీ స్కిల్డ్ కేటగిరీలో రూ.13,152 నుంచి రూ.17 వేలకు.. స్కిల్డ్ కేటగిరీలో రూ.13,772 నుంచి రూ.18,500కు పెంచాం. హైలీ స్కిల్డ్ కేటగిరీలో రూ.14,607 నుంచి రూ.20 వేలకు పెంచాం. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో 1.11 కోట్ల మంది కార్మికులకు మేలు జరుగుతుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం జూన్ 1, 2026 నుంచి అమలవుతుంద
ని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మొదటిసారిగా కార్మికుల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయం ఇది. గత ప్రభుత్వం తన బాధ్యతను వదిలేసింది. మా ప్రభుత్వం బాధ్యతతో వారి ప్రయోజనం కోసం నిర్ణయం తీసుకుంది. కార్మిక నాయకుడంటే వెంకటస్వామి గుర్తొస్తారు. ఆయన వారసుడిగా మంత్రి వివేక్ వెంకటస్వామి.. కార్మికుల సంక్షేమం కోసం మంచి నిర్ణయం తీసుకున్నారు. యువతకు నేను ఒకటే సూచన చేస్తున్నా. ఐటీ, అమెరికా అనే ఆలోచనను వీడండి. ఉద్యోగాలు రాని, ఉపాధి అవకాశాలు లేని చదువులు వ్యర్థం. సాంకేతిక నైపుణ్యంతో జర్మనీ, జపాన్, సింగపూర్ లాంటి ఇతర దేశాల్లో అనేక అవకాశాలు ఉన్నాయి. అందుకే రాష్ట్ర ప్రభుత్వం స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహిస్తోంది. ఆ దిశగా యువత దృష్టి సారించాలని సూచించారు. ప్రజా సమస్యలను, దేశాల మధ్య యుద్ధాన్ని బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజకీయ కోణంలో చూస్తోంది. అందుకే ఎన్నికలు అయిపోగానే పెట్రోల్, డీజిల్ ధరలను రోజుకోసారి పెంచుతున్నారు. మా ప్రభుత్వం ప్రతి అంశాన్నీ దీర్ఘకాలిక దృష్టితో చూస్తుంది. అందుకే కార్మికుల కనీస వేతనం పెంపుపై నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ 80 శాతం పూర్తయింది. ఇంకా 20 శాతం మిగిలి ఉంది. ఆ ప్రక్రియ కూడా త్వరలోనే పూర్తి చేస్తాం. బీఆర్ఎస్ నేతలు మానవత్వం మరిచిపోయి వ్యవహరిస్తున్నారు. రైతుల విషయంలో శవ రాజకీయాలు చేయాలని చూస్తున్నారు. రాజకీయాల కోసం మరీ ఇంత దిగజారి వ్యవహరిస్తారా?. నిజంగా రైతులపై ప్రతిపక్షాలకు చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. పోక్సో కేసులో బండి భగీరథ్‌ను పోలీసులే అరెస్ట్ చేశారని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడిని అప్పగించి ఉంటే తమ ఇంట్లోనే అప్పగించి ఉండేవారు. పోక్సో కేసులో ఏదో సాధించినట్లు బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. రాజకీయాలు చేయాలనుకుంటే ఎన్నికల్లో ఓడించాలి.. అంతేకాని దిగజారి ప్రవర్తించొద్దు. కేటీఆర్ బావమరిది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ దొరికినా నోటీసు ఇచ్చి విచారించాం. బండి భగీరథ్ విషయంలోనూ నోటీసులు ఇచ్చి విచారణ చేస్తున్నాం. పోక్సో కేసులో పోలీసులు ప్రొసీజర్ ప్రకారమే వ్యవహరిస్తున్నారు. కేటీఆర్ ఇంకా కల్వకుంట రాజ్యాంగంలోనే ఉన్నానని అనుకుంటున్నారని అంటూ ఎద్దేవా చేశారు. కేసీఆర్ దిగిపోయి చాలా రోజులు అయ్యింది. పార్టీ మీటింగ్ కోసం జగిత్యాలకు వెళ్లిన కేసీఆర్.. రాష్ట్రంలో ఇంత పెద్ద సంఘటన జరిగితే ఎందుకు బయటకు రాలేదు?. కులగణన విషయంలో సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. తెలంగాణ నిర్ణయాన్ని ఉన్నత న్యాయస్థానం సమర్థించడం మాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాం.

## సమస్యలు ప్రస్తావిస్తే వ్యక్తిగత దూషణలా?

పెద్దపలి: పెద్దపల్లి నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న కొనుగోళ్ల సమస్యలు, మట్టి తరలింపు లాంటి అంశాలపై తాను మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడితే.. రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా.. పెద్దపల్లి ఎమ్మెల్యేగా పనిచేస్తున్న చింతకుంట విజయరమణారావు విచక్షణ కోల్పోయి మాట్లాడటం ఆయన
సంస్కారానికే నిదర్శనమని, వ్యక్తిగత దూషణలకు దిగడం సరికాదని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి హితవు పలికారు. గురువారం పెద్దపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. లుచ్చా పని చేసేటోడికి అందరూ లుచ్చాలాగే కనిపిస్తారని, దొంగ పని చేసేటోడికి అందరూ దొంగలాగే కనిపిస్తారు..'అంటూ చురకలు అంటించారు. మట్టి వ్యవహారంపై స్పందిస్తూ, తాను చెరువు మట్టిని పొలాల్లో వేయడం అనేది అప్పటి ప్రభుత్వ పథకం 'మిషన్ కాకతీయ'లో భాగం అన్నారు. చెరువులు లోతు కావాలి, మట్టి పొలాల్లో పడాలి, భూసారం పెరగాలి అనే ఆలోచనతో ప్రభుత్వం ఆ పథకం తీసుకువచ్చిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే మైనింగ్, ఇరిగేషన్ శాఖల ద్వారా నియంత్రణ తీసుకువచ్చి రైతులకు మట్టి వినియోగం ప్రోత్సహించిందని గుర్తు చేశారు. ఇసుక అక్రమాల అంశంలో కూడా ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. స్థానిక అవసరాల కోసం ఉచిత ఇసుక విధానం తానే తీసుకొచ్చానని, కానీ ఇప్పుడు అదే పేరుతో అక్రమ రవాణా జరుగుతోందని అన్నారు. పిట్టలఎల్లయ్యపల్లి, నారాయణపూర్, సుగ్లాంపల్లి ప్రాంతాల్లో ఇసుక డంపులు వేసి రాత్రిళ్లు హైదరాబాద్‌కు లారీలు పంపుతున్నారని గుర్తు చేశారు. ఇసుక లారీలను పట్టుకున్న అధికారులను బదిలీ చేసిన ఘటనలను కూడా ఆయన ప్రస్తావించారు.

## ఆకస్మిక తనిఖీలు చేసిన మఠాధిపతులు వేంకటాద్రి స్వామి



బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి

పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలో గురువారం రోజు ఉదయం 5.30 సమయం లో జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠం మఠాధిపతులు వీరధర్మజ వేంకటాద్రిస్వాముల స్వాములవారు మఠం మాడవీధులను మరియు రథం పరిసర ప్రాంతాలను, టీటీడీ రూములను, టిటిడి పరిసర ప్రాంతాలను మరియు కళ్యాణ కట్ట పరిసర ప్రాంతాలను, నిత్యాన్నదాన పరిసర ప్రాంతాలను ఆకస్మికంగా వెళ్లి తనిఖీ చేసి ఎప్పటికప్పుడు ప్రతిరోజు మఠం పరిసర ప్రాంతాలన్నీ కూడా శుభ్రంగా ఉంచాలని అక్కడ ఉన్నటువంటి మఠం సిబ్బందికి ఆదేశించడం జరిగినది. అలాగే మధ్యాహ్నం వేళలో ప్రతిరోజు జరిగే నిత్య అన్నదాన సత్రాన్ని కూడా మఠాధిపతులు తనిఖీ చేశారు అక్కడ భోజనం చేస్తున్న భక్తాదులతో కలిసి భోజనంతోపాటు కూరలు ఎలా ఉన్నాయని స్వయంగా భక్తులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అన్నదాన సత్రంలో పనిచేసే సిబ్బందిని భక్తులకు జాగ్రత్తగా అన్ని రకాల రుచులతో వంటలను పంపిణీ చేయాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా భక్తులు అన్నదానానికి సమర్పించే విరాళాలు వాటి వివరాలను అక్కడ ఉన్న సిబ్బంది దగ్గర రసీదులను ఆయన పరిశీలించి చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో భక్తులకు అన్ని రకాల రుచికరమైన వంటకాలతో నాణ్యమైన ఉచిత భోజనాన్ని అందజేస్తామని మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాములవారు తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారిని దర్శించుకున్న రిటైర్డ్ జడ్జి

బ్రహ్మంగారి మఠం ఉదయం ప్రతినిధి



జగద్గురు శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం లోని స్వామివారి సజీవ సమాధిని గురువారం దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సీనియర్ న్యాయవాది మరియు రిటైర్డ్ జడ్జి (కడప జిల్లా మరియు ప్రకాశం జిల్లాలో జడ్జిగా పనిచేసిన) ఏ.రాధాకృష్ణ గారు మరియు ప్రొద్దుటూరు టౌన్ ప్రముఖ సీనియర్ న్యాయవాది మరియు ఆంధ్రప్రదేశ్ బిజెపి స్టేట్ మహిళా మోర్చా ప్రెసిడెంట్ శ్రీమతి సివి జయలక్ష్మి గారు స్వామివారి దర్శనం అనంతరం మఠం మఠాధిపతులు శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాముల వారిని గౌరవపూర్వకంగా కలిసి స్వామివారి దివ్య ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం మఠాధిపతులు వారికి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ప్రసాదం అందజేయడం జరిగింది.

## బోడపాడు ఉత్సవాల్లో పొలిటికల్ హీట్!

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



బ్రహ్మంగారిమఠం మండలం బోడపాడు గ్రామంలో జరిగిన శ్రీ సీతారామ అభయ వీరాంజనేయ స్వామి 37వ సప్తహా మహోత్సవాల వివాదం ఇప్పుడు పొలిటికల్ టర్న్ తీసుకుంది. ఈరోజు బ్రహ్మంగారిమఠం తెదేపా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జున రెడ్డి, సోమిరెడ్డి పల్లె సొసైటీ బ్యాంక్ చైర్మన్ ఎల్లటూరి సాంబశివారెడ్డి, తెదేపా నాయకులు పూజ శివ యాదవ్ లతో బోడపాడు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బిజివేముల రామిరెడ్డి, బిజీవేముల సాంబశివరెడ్డి మాట్లాడుతూ.. పవిత్రమైన సప్తహ మహోత్సవాలను ప్రభుత్వం ఆపింది అనడం ముమ్మాటికీ అవాస్తవమని స్పష్టం చేశారు. గ్రామంలో గ్రూపు రాజకీయాల వల్ల ఎక్కడ గొడవలు జరుగుతాయోనని, ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగానే పోలీసులు చట్టప్రకారం కొన్ని ఆంక్షలు విధించారని టిడిపి నేతలు స్పష్టం చేశారు. అక్కడ చట్టం తన పని తాను చేసుకుపోతే.. దాన్ని కూటమి ప్రభుత్వం కావాలనే అడ్డుకుందంటూ బురదజల్లడం ఏమాత్రం సమంజసం కాదని వారు మండిపడ్డారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలపై ప్రిన్సిపల్ లతో

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్




ఈ సమావేశంలో పాల్గొన్న బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ బాలమయాదేవి, మహాత్మా జ్యోతిరావు పూలే గురుకులాల సెక్రటరీ సైదులు, ఆర్సీవో లు, ప్రిన్సిపల్ లు, ఇతర అధికారులు.

100 శాతం అత్యుత్తమ ఫలితాలు సాధించిన గురుకులాల పాఠశాలల ప్రిన్సిపల్ లను సత్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో 100 శాతం పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలు సాధించిన పాఠశాలల ప్రిన్సిపాల్ లకు అభినందనలు ఫలితాలు తక్కువగా వచ్చిన గురుకుల పాఠశాలలు ఈసారి మరిన్ని మంచి ఫలితాలు సాధించేలా పని చేయాలి. గతంలో 327 స్కూల్ లలో 301 స్కూల్ లో ప్రైవేట్ భవనాల్లో ఉన్నాయి

ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తుంది గురుకులాలు అద్భుతంగా పని చేస్తున్నాయి అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. ప్రభుత్వం మెస్ ఛార్జీలు కాస్మొటిక్ చార్జీలు పెంచుకున్నాంప్రిన్సిపల్ లకు అభినందనలు. పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వం మీద విశ్వాసంతో, అధ్యాపకుల విశ్వాసంతో పంపిస్తున్నారు. పిల్లలు బాధ్యతగా ఎదగాలని స్కూల్స్ లలో పంపిస్తున్నారుమంచైనా, చెడైనా మీరే దిక్సూచి. విద్యా బోధన, క్రీడల అంశాలు, సైన్స్, కరికులం యాక్టివిటీస్ అన్ని అంశాలపై విద్యార్థులకు పట్టు సాధించేలా కృషి చేయాలి.

2026-27 సంవత్సరాన్ని మరింత సమర్థవంతంగా విజయాలు సాధించాలి.

# రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**డీసీసీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన డీసీసీ అధ్యక్షురాలు విజయ జ్యోతి**

బద్వేలు ఉదయం ప్రతినిధి



భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కడపలోని డీసీసీ కార్యాలయంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి ఆధ్వర్యంలో డీసీసీ కార్యాలయ ప్రాంగణంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా విజయ జ్యోతి విలేకరులతో మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని పరిచయం చేసిన దూరదృష్టి కలిగిన నాయకుడని కొనియాడారు. యువతకు ఓటు హక్కు వయస్సును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించడం, కంప్యూటర్ మరియు టెలికాం రంగాలకు ప్రాధాన్యత ఇవ్వడం, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి కృషి చేయడం వంటి ఎన్నో సంస్కరణలను ఆయన చేపట్టారని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ 1944 ఆగస్టు 20న జన్మించి, 1984లో భారతదేశ అత్యంత యువ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారని తెలిపారు. దేశాన్ని 21వ శతాబ్దం వైపు తీసుకెళ్లాలనే దూరదృష్టితో సమాచార సాంకేతిక రంగ అభివృద్ధికి బాటలు వేసిన నాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. 1991 మే 21న తమిళనాడులోని శ్రీపెరంబుదూర్ వద్ద జరిగిన దుర్ఘటనలో ఆయన మరణించడం దేశానికి తీరని లోటని పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలను కొద్దిమంది పారిశ్రామికవేత్తలకు తాకట్టు పెట్టిన మోదీ, అమిత్ షా లు ద్రోహులుపశ్చిమ ఆసియా యుద్ధ ఉద్రిక్తత ల కారణంగా చమురు వినియోగం తగ్గించుకోవాలని మోదీ పొదుపు చర్యలు సూచించారన్నారు. కానీ అంబానీ మాత్రం తన చమురును బయట దేశాలకు ఎగుమతి చేస్తూ ఆ వచ్చిన డబ్బును ఫండ్ గా మోడీకి ఇస్తున్నారని విజయ జ్యోతి విమర్శించారు. పెద్ద నోట్ల రద్దు, కోవిడ్ కష్టాల నుంచి దేశంలో చమురు సంక్షేమం వరకు... ప్రతిదానికి మోదీ, అమిత్ షా, ఆర్ఎస్ఎస్ లదే బాధ్యతను విమర్శించారు. దేశాన్ని భయంకరమైన ఆర్థిక సంక్షోభం ముంచెత్తనున్నదని విజయ జ్యోతి మరోసారి హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుభాన్ బి, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాసులు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

మూరతోటి విజయకుమార్, నందిమండలం సుశీల్ కుమార్, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమల్ బాషా, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఆర్టిఐ విభాగం ఉపాధ్యక్షులు కోటపాటి లక్ష్మయ్య, జవహర్ బాలమంచు జిల్లా అధ్యక్షులు పుల్లూరు భాష, నందిమండలం వెంకటసుబ్బయ్య షామీర్ హుస్సేన్, షబానా, శీలం గంగయ్య, హరిప్రసాద్ ,హమీద్, జహీర్, గౌస్ ,నాయబ్ రసూల్, తదితరులు పాల్గొన్నారు

# ఫ్యూచర్ సిటీ డిజైన్స్‌పై సీఎం రేవంత్ రెడ్డి సూచనలివే!

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



పరిశ్రమల శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్‌సీహెచ్ఆర్‌డీలో సమీక్ష నిర్వహించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ల్యాండ్ అలాట్మెంట్, పరిశ్రమల ఏర్పాటుపై చర్చించారు. నెట్ జీరో సిటీ తరహాలోనే ఫ్యూచర్ సిటీ డిజైన్స్ ఉండాలని సీఎం తెలిపారు. మౌలిక వసతుల కల్పన అంతర్జాతీయ స్థాయిలో ఉండాలని..ఇందులో రాజీపడొద్దని స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి నగరాలను అధ్యయనం చేయాలని ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేసిన తర్వాతే భూ కేటాయింపులు చేయాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయి సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని సీఎం అన్నారు. ఫ్యూచర్ సిటీలో ప్రజాప్రతినిధులు,సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్ట్‌లకు 500 ఎకరాలు కేటాయించాలని సీఎం తెలిపారు. కేంద్రం ప్రకటించిన హెల్త్ క్లస్టర్‌ను ఫ్యూచర్ సిటీకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే ప్రధాని మోదీని కలిసి హెల్త్ క్లస్టర్ కేటాయించాలని విజ్ఞప్తి చేద్దామని ముఖ్యమంత్రి అన్నారు. జూన్‌లో ఫ్యూచర్ సిటీ ఇండస్ట్రియల్ పార్క్‌లో పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాపన జరిగేలా చూడాలన్నారు. భూ కేటాయింపు జరిగిన వెంటనే పరిశ్రమలు నిర్మాణం మొదలు పెట్టేలా నిబంధన విధించాలని తెలిపారు. ఇన్వెస్ట్ తెలంగాణ పేరుతో పెట్టుబడుల ఆకర్షణకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ కోసం ఆకర్షణీయమైన లోగో, వెబ్‌సైట్ రూపొందించాలని వెల్లడించారు. ఇన్వెస్ట్ తెలంగాణ కోసం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు.

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వారి కోసం ఎస్కార్ట్ ఆఫీసర్ వ్యవస్థను రూపొందించాలని సీఎం ఆదేశించారు. గ్రూప్ 1 స్థాయి అధికారిని ఎస్కార్ట్ ఆఫీసర్‌గా నియమించే అంశాన్ని పరిశీలించాలని తెలిపారు. తమిళనాడు, గుజరాత్ పారిశ్రామిక విధానాన్ని అధ్యయనం చేయాలన్నారు. బుల్లెట్ ట్రైన్ కోసం భూ సేకరణ ప్రారంభించాలని ఆదేశించారు. 1500 ఎకరాల్లో డేటాసిటీ ఏర్పాటు చేయాలని..డేటా సిటీ నీటి అవసరాల కోసం ఎస్‌టీపీలను వినియోగించాలని సూచనలు చేశారు. జీసీసీలు, డేటా సెంటర్లు కోసం కరీంనగర్, వరంగల్, విజయవాడ రోడ్ల సమీపంలో ఉన్న ప్రభుత్వ భూములు గుర్తించాలని ఆదేశించారు.

ద్వితీయ శ్రేణి నగరాలల్లో జీసీసీ ఏర్పాటు పైనా దృష్టి పెట్టేలా పాలసీ

రూపకల్పన చేయాలన్నారు. మూడు నెలల్లో ప్రభుత్వ కార్యాలయాలు..టీ ఫైబర్‌కు కనెక్ట్ కావాల్సిందే అని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశానికి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ శశాంక, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# వేడిగాలుల తీవ్రతతో జనం బెంబేలు

రాయచోటి, మే 21:( ఉదయం ప్రతినిధి)



అన్నమయ్య జిల్లాలో తీవ్ర ఎండలు మరియు వడగాల్పులు వీస్తున్నాయి. గత రెండు రోజుల నుంచి ఉదయం 9 గంటల నుంచే ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది. 12 గంటలు దాటిందంటే పగటి ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల కు పెరుగుతోంది. దీంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఒకపక్క ఎండ తీవ్రత మరోపక్క వడగల్పుల తో జనం బెంబేలెత్తుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సూచించారు. గురువారం అన్నమయ్య జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రత 42 డిగ్రీల సెల్సియస్ గాలివీడు మండలంలో నమోదైనట్లు తెలిపారు. రాబోయే రోజులలో కూడా అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు అవసరమైతే తప్ప మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రావద్దని సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు మరియు అనారోగ్యంతో బాధపడుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు తగినంత నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు.

జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 344 చలివేంద్రాలు ఏర్పాటు చేసి తాగునీరు మరియు మజ్జిగ అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ సూచనలు పాటించాలని కలెక్టర్ కోరారు. ప్రజా ప్రతినిధులు నాయకులు జన సంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలోనూ బస్ స్టాప్ లలోను నాలుగు రోడ్ల కూడలిలో వెంటనే మజ్జిగ కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు వైద్యులు వైద్య సిబ్బంది గ్రామీణ ప్రాంతాలలో ప్రజలను ఈ ఎండ తీవ్రతపై కూడా అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉంది ముఖ్యంగా గ్రామీణులకు ఎండ తీవ్రత పై అవగాహన కలిగించి వారు ఉపశమనం పొందేందుకు తగు సూచనలు చేయాలన్నారు ఎక్కువగా నీళ్లు, మజ్జిగ సేవించాల్సిందిగా సూచించాలని కోరారు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలని ఆదేశించారు. లి ముఖ్యంగా ఉపాధి కూలీలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీళ్లు ఇతర సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉపాధి సిబ్బంది పైన ఉందన్నారు ఉదయం 8 గంటల లోపే ఉపాధి పనులను పూర్తి చేసి కూలీలు ఇండ్లకు చేరుకునే విధంగా వెసులుబాటు కల్పించాలన్నారు అలాగే అన్నమయ్య జిల్లా నుండి కరువు రక్తసిని పారుదొలెందుకు చేపట్టిన జలదార కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ విపులంగా చర్చించారు జలధార కార్యక్రమం మరింత క అమలయ్యేందుకు ఎలాంటి చర్యలు చేపట్టారు సూచించారు అన్నమయ్య జిల్లాలో అమలు చేసిన ప్రతిష్ఠాత్మక "జల ధార" కార్యక్రమంపై రూపొందించిన డాక్యుమెంటరీని రాష్ట్ర ముఖ్యమంత్రి తన అధికారిక యూట్యూబ్

ఛానల్‌లో విడుదల చేయడం జిల్లాకు గర్వకారణం. కరువు ప్రభావిత ప్రాంతంగా ఉన్న అన్నమయ్య జిల్లాను సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ నాయకత్వంలో జిల్లా యంత్రాంగం పట్టుదలతో, అకుంఠిత దీక్షతో చేపట్టిన "జలధార" కార్యక్రమం విశేష ఫలితాలను సాధించింది. భూగర్భ జలాల పెరుగుదల, వాగులు--వంకలు--గుంటలు నీటితో నిండేలా చేసిన ఈ మహత్తర యజ్ఞం రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా కూడా ప్రశంసలు అందుకుంటోంది. లిఈ విజయానికి కృషి చేసిన జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగానికి, ప్రజాప్రతినిధులకు, అధికారులు--సిబ్బందికి, అలాగే సహకారం అందించిన ప్రజలందరికీ ఇది ఒక గౌరవప్రదమైన గుర్తింపు మరియు స్ఫూర్తిదాయకమైన సందర్భం. కొండేటి శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టు. తీవ్రమవుతున్న ఉష్ణోగ్రతలపై తీసుకోవాల్సిన చర్యలను వివరిస్తున్న కలెక్టర్ నిశాంత్ కుమార్

# గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చెయ్యొద్దు

### పేదల పొట్ట కొడుతున్న కేంద్ర ప్రభుత్వం

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వైదన వెంకట్

చిలకలూరిపేట, ఉదయం న్యూస్, మే 21:



పల్నాడు జిల్లా, చిలకలూరిపేట రూరల్ మండలం వేలూరు గ్రామపంచాయతీ నందు జరుగుతున్న ఉపాధిహామీ పనుల దగ్గరికి వెళ్లి ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వైదన వెంకట్, ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి, కొత్త చట్టం జి రామ్ జి చట్టాన్ని జూలై మాసం నుండి అమలు చేయనుందని ఆయన అన్నారు. ఈ కొత్త చట్టం వల్ల రాబోయే రోజుల్లో ఉపాధి కూలీలు పని డిమాండ్ చేసే హక్కు కోల్పోతారని, రాష్ట్ర ప్రభుత్వము కూడా 40 శాతం నిధులు ఖర్చు పెట్టవలసి ఉంటుందని, ఎక్కడ పనులు చేయాలో కూడా కేంద్ర ప్రభుత్వమే నిర్ణయిస్తుందని, డబ్బులు రాష్ట్రానివి, పెత్తనం మోడీదని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం జి రామ్ జి చట్టాన్ని వ్యతిరేకించి, ఈ చట్టం మేము అమలు చేయలేమని, రాష్ట్రంపై పెను భారం పడుతుందని అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వానికి పంపేంతవరకు ఉపాధి కూలీలతో, నిరసన కార్యక్రమాలు చేస్తూనే ఉంటామని తెలిపారు. గత 20 సంవత్సరాలుగా ఉపాధి హామీ చట్టాన్ని సాధించిన ప్రగతి తక్కువేమీ కాదు ఆలాంటి సమయంలో ఈ పథకం లేకపోతే లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయేవారు అంత గొప్ప ఈ పథకాన్ని రద్దుచేసి పేదలు పొట్ట కొట్టడం అవుతుంది అని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని వ్యవసాయ ఉత్పత్తిని మెరుగుపరిచి కుటుంబాన్ని ఆదాయాన్ని పెంచడం ద్వారా కుటుంబాల జీవన ప్రమాణాలపై కూడా సానుకూలంగా ప్రభావం చూపింది. ఉపాధి హామీ చట్టాన్ని గ్రామీణ కార్మికులు వేతనాలు గణనీయమైన బిరుదులకు దారి తీసింది. కుల అంతరాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో నిరుపేద వ్యవసాయ కార్మిక భూస్వాములపై ఆధారపడకుండా ఉపాధి హామీ కాపాడింది ఉపాధి హామీ చట్ట ప్రకారం కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం 10% నిధులు కేటాయించాలని నిర్ణయించింది. ఉపాధి హామీ నిధులు ఇతర రంగాలకు వాడకూడదని చట్టం స్పష్టంగా చెప్పిందనీ, ఉపాధి కూలీలకు పని ప్రాంతాలలో ఎండ వేడిమి ఉన్నప్పుడు సేద తీర్చడానికి గుడారాలు ఏర్పాటు చేయడం, ఉపాధి పనిలో కూలీలకు వడ దెబ్బ తగిలినప్పుడు ఫస్ట్ ఎయిడ్ కింద మెడికల్ కిట్లు, తాగునీరు, మజ్జిగ 100 రోజులు పని పూర్తి చేసుకున్న ప్రతి ఉపాధి కూలీకి గడ్డపారలు పనిముట్లు ఇప్పుడు మార్చి నెల నుండి మే నెల వరకు చేసిన పనికి అదనంగా పని కోరిన 15 రోజులు లోపల పని కల్పించడం పని కల్పించకపోతే నిరుద్యోగ భృతిద

ఇవ్వడం చిన్న సన్న కారు రైతులు పొలాల్లో పండ్ల తోటల్లో పెంపకం రైతుల పొలాల్లో దాదాపు 108 రకాల ఇతర పనులు ఉపాధి కూలీల ద్వారానే చేసుకోవచ్చని చట్టంలో పొందుపరిచిన గ్రామీణ పేదలకు ఉపయోగపడే విధంగా యూపీఏ ప్రభుత్వం చట్టం చేసింది కానీ ఇక్కడ ఉన్న అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి జిల్లా అధికారులు ఫీల్డ్ మీద కెళ్ళి పని ఎలా జరుగుతుంది అని చూడవలసిందిగా వ్యవసాయ కార్మికంగా కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి దాసరి వరహాలు, వ్యవసాయ కార్మిక సంఘం నియోజవర్గ కార్యదర్శి చౌటుపల్లి నాగేశ్వరరావు, చౌటుప్పల్ సుబ్బారావు, వెంకాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# నూతన వధూవరులను ఆశీర్వదించిన టిడిపి మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి...

**కొలిమిగుండ్ల మే 21 ఉదయం న్యూస్**



కొలిమిగుండ్ల మండలంలోని పెద్దవెంతుర్ల గ్రామానికి చెందిన నాగేశ్వర్ రెడ్డి కుమార్తె హేమలత నిశ్చితార్థ వేడుకలో టిడిపి మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మనాభరెడ్డి, లోకేపల్లె మధు ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు నెల దర్శన కోటా విడుదల వివరాలు

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల**

నేడు (21న) ఆర్జిత సేవా టికెట్ల విడుదలకల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను ఇవ్వాళ (21న) ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్ లైన్ లో విడుదల చేయనుంది. అదే విధంగా వార్షిక పవిత్రోత్సవాల (23-08-26 నుండి 25-08-26) టికెట్లను కూడా మే 21 ఉదయం 10గం. ఆన్లైన్ లో విడుదల చేయనున్నారు.వర్చువల్ సేవల కోటా విడుదలవర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను 21న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.23న అంగ ప్రదక్షిణ టోకెన్లు విడుదలఅంగ ప్రదక్షిణ టోకెన్ల కోటాను 23న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు.శ్రీవాణి దర్శన కోటా విడుదలశ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను 23న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నారు.వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా...వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.25న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదలప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను 25న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.తిరుమల, తిరుపతిలలో గదుల కోటా విడుదల...తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను 25న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.https://ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది.

## నేడు జియో మైసూర్ గోల్డ్ మైన్స్ కు మంత్రి కొల్లు రవీంద్ర,ఎమ్మెల్యే కేయి శ్యాంబాబు రాక

**తుగ్గలి:ఉదయం న్యూస్:**





నేడు మండల పరిధిలోని జొన్నగిరిలో గల జియో మైసూర్ గోల్డ్ మైన్స్ కు రాష్ట్ర గనులు,భూగర్భశాఖ మరియు ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే కేయి శ్యాంకుమార్ లు వస్తున్నారు. జియో మైసూర్ సర్వీసెస్ (ఇండియా) జొన్నగిరి గోల్డ్ మైన్స్ ప్రాంతాన్ని వారు శుక్రవారం సందర్శించనున్నారు.జొన్నగిరి గోల్డ్ మైన్స్ సందర్శనకు మంత్రి కొల్లు,ఎమ్మెల్యే కేయి లు విచ్చేస్తున్న సందర్భంగా జనరల్ మేనేజర్ బాలాజీ,పిఆర్ఓ రాజేష్ లు వారికి ఘనంగా స్వాగతం పలికెందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పత్తికొండ రెవిన్యూ డివిజనల్ అధికారి ఓబులేసు,తుగ్గలి తహసీల్దార్ రవి,జొన్నగిరి గోల్డ్ మైన్స్ జనరల్ మేనేజర్ బాలాజీ,పిఆర్ఓ రాజేష్ లు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.మంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు,సభా వేదిక, వాహనాల పార్కింగ్,తదితర అంశాలపై వారు చర్చించినట్లు సమాచారం.మంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు ప్రభుత్వ అధికారులు,జొన్నగిరి గోల్డ్ మైన్స్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.మంత్రి పర్యటనలో భాగంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పత్తికొండ రూరల్ సీఐ పులిశేఖర్ గౌడ్, జొన్నగిరి ఎస్సై మల్లికార్జున తమ పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అనారోగ్యంతో టీడీపీ నాయకుడు మృతి

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



చాగలమర్రి మండలం ముత్యాలపాడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు పక్కిర బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి అక్కడికి వెళ్లి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ భూమా కుటుంబం టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా ఇవ్వడం జరిగింది.

# ఈనెల 23 వ తేదీన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వెంటనే పరిష్కరించే లక్ష్యంతో మే 23 శనివారం రోజు ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మరియు జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుండి నేరుగా వినతులను స్వీకరించనున్నారు.

ఏ సమస్యలైనా ఉన్న ప్రజలు స్వయంగా హాజరై తమ అర్జీలను అందజేసి సమస్యలను పరిష్కరించుకోవలసిందిగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రతి సమస్యకు స్పందించి త్వరితగతిన పరిష్కారం చూపేందుకు ఈ వేదిక ఉపయోగపడుతుందని తెలిపారు.

కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని కార్యక్రమానికి హాజరై తమ సమస్యలను తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి చేయడమైనది.

# ఎల్లార్తి దర్గలో ప్రత్యేక ఫాతెహల్.

**హోళగుంద, ఉదయంన్యూస్:**



మండల పరిధిలో గురువారం సందర్భంగా రాష్ట్రానికి ప్రసిద్ధి గాంచిన శ్రీ శ్రీ హాజరత్ శేక్షవలి,షాషావలి తాత దర్గాలో భక్తులు ప్రత్యేక ఫాతెహల్ నిర్వహించారు.అలాగే భక్తులు మన రాష్ట్రం నుంచి కాక కర్ణాటక, తెలంగాణ నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి తాతకు ప్రత్యేక ఫాతెహల్ నిర్వహించి అనంతరం పార్ధనలు చేసి తమ మొక్కు బడులు తీర్చుకున్నారు.

# అటవీ, రెవెన్యూ భూముల రికార్డులు స్పష్టంగా నవీకరించాలి : కలెక్టర్ జి. రాజకుమారి

**నంద్యాల, మే 21:- ఉదయం న్యూస్ ప్రతినిధి**



అటవీ భూములు మరియు రెవెన్యూ భూములకు సంబంధించి రికార్డుల నవీకరణ, రీ-సర్వే ప్రక్రియలను పూర్తి స్పష్టతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అటవీ, రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ నుండి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అటవీ మరియు రెవెన్యూ డివిజనల్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అటవీ భూముల వివరాల సేకరణకు ప్రత్యేక ప్రొఫార్మాలు రూపొందించినట్లు తెలిపారు. అటవీ మరియు రెవెన్యూ భూములకు సంబంధించిన అన్ని వివరాలను సూచించిన ప్రోఫార్మా-1 ప్రకారం పూర్తిస్థాయిలో నమోదు చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఫారెస్ట్ తరహా భూములకు సంబంధించి రెండు వేర్వేరు ప్రోఫార్మాల్లో, అలాగే సి.ఏ. ల్యాండ్స్ కు సంబంధించిన వివరాలను మూడో ప్రోఫార్మాలో పొందుపరిచి, పూర్తి సమాచారం తో సమగ్ర నివేదికలు అందించాలని సూచించారు. ఏ భూమి అటవీ భూమి (ఫారెస్ట్ ల్యాండ్), ఏది రెవెన్యూ భూమి అనే అంశాన్ని రికార్డుల ఆధారంగా ఖచ్చితంగా నిర్ధారించాలని సూచించారు. ఫారెస్ట్ శాఖ ద్వారా రిజర్వ్ ఫారెస్ట్‌గా నోటిఫై చేయబడిన భూములు లేదా ఆర్.ఎస్.ఆర్ రికార్డుల్లో ఫారెస్ట్‌గా నమోదైన ప్రాంతాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర వినియోగాలకు మార్చరాదని స్పష్టం చేశారు. అటవీ భూములను అటవీ ప్రాంతాలుగానే పరిరక్షించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.

# బండి భగీరద్ ను పోలీసులే అరెస్ట్ చేశారు: సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమారుడు బండి భగీరద్ అరెస్ట్ పై సిఎం రేవంత్ రెడ్డి స్పందించారు భగీరద్ ను పోలీసులే అరెస్ట్ చేసారని, తమ పోలీసులు చెప్పిందే తాము చెబుతున్నామని అప్పగిస్తే ఇంట్లోనో పోలీస్ స్టేషన్ లోనో అప్పగిస్తారని రోడ్డు మధ్యలో కష్టడి లోకి తీసుకుంటే లొంగుబాటు అంటారా అని అయన ప్రశ్నించారు. కేటీఆర్ జడ్జిగా, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐఓగా వ్యవహారిస్తున్నారని విమర్శించారు ప్రభుత్వానికి పోలీసులకు చట్టాలు ఉన్నాయని ఫిర్యాదు రాగానే కేసు పెట్టమని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## అనారోగ్యంతో జనసేన నాయకుని కుమారుడు మృతి

**ఉదయం న్యూస్ దొర్నిపాడు**



ఆళ్లగడ్డ తాలూకా దొర్నిపాడు మండలం గుండుపాపల గ్రామానికి చెందిన జనసేన నాయకులు పొట్టి పాటి రామ సుబ్బారెడ్డి కుమారుడు సుబ్బారెడ్డి అనారోగ్యంతో చనిపోగా విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ తాలూక జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ ఇరిగేల రామ పుల్లారెడ్డి జనసేన పార్టీ తాలుక అధికార ప్రతినిధి శ్రీ ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి సుబ్బారెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు సుధాకర్ రెడ్డి, సర్పంచ్ అంబటి నాగమద్దిలేటి రెడ్డి, గోవింద్ రెడ్డి, డాలు రత్నమయ్య తదితరులు పాల్గొన్నారు.

# పుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



పెద్దమందడి మండలం మణిగిల్ల గ్రామానికి చెందిన బోడి కృష్ణయ్య రేణుకల కుమార్తె సాహితి పుష్పాల ంకరణ కార్యక్ర మానికి గురువారం వనపర్తి శాసనసభ్యులు.పిల్లల జీవితాల్లో కొన్ని మర్చిపోలేని రోజులు ఉంటాయని అలాంటి వాటిని తల్లిదండ్రులు వేడుకగా చేసుకోవడం అభినందించాల్సిన అవసరం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఇలాంటి కార్యక్రమాల ద్వారా బంధుమిత్రులతో ఐక్యత నెలకొంటుంది అన్నారు.కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కారాగారా సందర్శకులకు న్యాయ సహాయ కేంద్రం ప్రారంభం



**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా కారాగారంలోని ఖైదీలను కలవడానికి వస్తున్న సందర్శకులకు..న్యాయ సహాయం అందించడానికి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కె.రాణి జిల్లా కారాగారం లో ములాఖాత్ కోసం వస్తున్న సందర్శకుల న్యాయ సహాయ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కె.రాణి మాట్లాడుతూ. కారాగారం లోని ఖైదీలకే కాకుండా ఖైదీలను సందర్శించడానికి వస్తున్న సందర్శకులకు న్యాయ సలహాకైనా, న్యాయసహాయానికైనా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ముందుంటుందని తెలిపారు. డిప్యూటీ లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్ సందర్శకులకు న్యాయ సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కె. రాణి తో పాటు లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, జైలర్ లు శ్రీనివాస్,రమేష్ డిప్యూటీ జైలర్ సుధాకర్ రెడ్డి తో పాటు కారాగార సిబ్బంది పాల్గొన్నారు

# పిడుగురాళ్లలో తీవ్ర ఉష్ణోగ్రతలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఐ.ఎం.ఏ. పిడుగురాళ్ల శాఖ అధ్యక్షులు డా. ధూళిపాళ్ళ భరత్ కుమార్ సూచనలు

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, మే 21:**



పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో ఇటీవల నమోదైన 47.5 డిగ్రీల సెల్సియస్ తీవ్ర ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్, పిడుగురాళ్ల బ్రాంచ్ అధ్యక్షులు డా. ధూళిపాళ్ళ భరత్ కుమార్ సూచించారు. అధిక వేడి కారణంగా హీట్ స్ట్రోక్ (వడదెబ్బ) ప్రమాదం పెరుగుతున్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, మధుమేహం, రక్తపోటు, గుండె మరియు మూత్రపిండ వ్యాధులతో బాధపడుతున్న వారు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

# వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంట మెడికల్ కాలేజీ చౌరస్తా వద్ద నూతనంగా ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ ఏర్పాటు పనులను అడ్డుకున్న ఫారెస్ట్ అధికారులు..

**ఉదయం న్యూస్ వనపర్తి**





తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ ఏర్పాటు పనులను తెలంగాణ ఉద్యమకారుడు లక్కాకుల సతీష్కు బాధ్యతలు అప్పజెప్పడంతో ఇక్కడ విగ్రహం ఏర్పాటు చేయొద్దని పనులను అడ్డుకున్న ఫారెస్ట్ అధికారులు...ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆదేశాలతో విగ్రహ ఏర్పాటు స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ మిడిదొడ్డి మాధవి రమేష్.. వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంట వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ నిర్మాణ పనులను ఫారెస్ట్ అధికారులు అడ్డుకోవడంతో వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తుడిమేగారెడ్డి తెలంగాణ కోసం ఎన్నో త్యాగాలు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వనపర్తి లో ఏర్పాటు చేస్తుంటే ఫారెస్ట్ అధికారులు అడ్డుకోవడం సరికాదు నిబంధనలు అడ్డ వస్తే నాపై మరియు ఉద్యమకారుడు లక్కాకుల సతీష్ పై కేసులు పెట్టమని ఎమ్మెల్యే మెగా రెడ్డి అన్నారు తెలంగాణ కోసం ఎందరో అమరులైనారు వారి త్యాగ ఫలితాలతోనే నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని ఆయన ఫారెస్ట్ అధికారులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు లక్కకుల సతీష్ 5వ వార్డు కౌన్సిలర్ బాపని పల్లి వెంకటేష్,4వ వార్డు కౌన్సిలర్ శరవంద,30వ వార్డు కౌన్సిలర్ క్రాంతి గౌడ్, మాజీ కౌన్సిలర్ విబుది నారాయణ,జంగిడి రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు....

# వెల్ఫేర్ అసిస్టెంట్ కుటుంబానికి అండగా నిలిచిన యూనియన్ సభ్యులు

## కుటుంబ సభ్యులకు నగదు అందజేసిన జిల్లా యూనియన్ సభ్యులు.

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



దేవనకొండ మండలం పి కోటకొండ-1 సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న నాగేశ్వరావు క్యాన్సర్‌తో పోరాడి ఇటీవల మృతి చెందారు. ఆయన మృతితో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో పడింది.ఈ విషయం తెలుసుకున్న వెల్ఫేర్ అసిస్టెంట్స్ యూనియన్,తోటి సచివాలయ సిబ్బంది,స్నేహితులు వెంటనే స్పందించి కుటుంబానికి అండగా నిలిచారు. అక్షరాంధ్ర,సెన్సెస్ వంటి కీలకమైన ప్రభుత్వ కార్యక్రమాల మధ్యలో కూడా సమయం కేటాయించి మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.కర్నూలు జిల్లా వెల్ఫేర్ అసిస్టెంట్స్ యూనియన్ తరఫున 65,000,కోటకొండ 1 & 2 సచివాలయ సిబ్బంది తరఫున 30,000,తమ రూమ్మేట్స్ తమ వంతు సహాయం అందించారు. ఈ నగదు మొత్తాన్ని జిల్లా వెల్ఫేర్ అసిస్టెంట్ యూనియన్ సభ్యులు గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు నగదును అందజేసి వారికి భరోసా కల్పించారు.ఆపదలో ఉన్న తోటి ఉద్యోగి కుటుంబానికి అందరూ ఒక్కటై నిలబడటం మానవత్వానికి, ఐక్యమత్యానికి నిదర్శనమని పలువురు అభినందించారు.నాగేశ్వరావు గారి ఆత్మకు శాంతి చేకూరాలని సిబ్బంది ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అసిస్టెంట్ సంఘం అధ్యక్షులు పులి శేఖర్,ట్రెజరర్ వెంకటేష్, సభ్యులు సనఉల్లా,శివ ప్రసాద్, దామోదర్ తదితరులు పాల్గొని సహాయాన్ని అందజేశారు.

# శాంతి కమిటీ సమావేశం కార్యక్రమం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, రాబోవు బక్రీద్ పండుగ సందర్భంగా అల్లగడ్డ టౌన్ పోలీస్ స్టేషన్ నందు అల్లగడ్డ ఎస్ డి పి ఓ మరియు సి ఐ అల్లగడ్డ టౌన్ పోలీస్ ల అధ్యక్షతన శాంతి కమిటీ సమావేశం నిర్వహించడమైనది.ఈ సమావేశంలో అల్లగడ్డ పట్టణానికి చెందిన అన్ని వర్గాల కమ్యూనిటీ పెద్దలు, మత పెద్దలు మరియు గౌరవ ప్రముఖులు పాల్గొన్నారు.సమావేశంలో బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవడం గురించి చర్చించడమైనది. పట్టణంలో మత సామరస్యాన్ని, శాంతి భద్రతలను కాపాడటానికి పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందిస్తామని పాల్గొన్న వారందరూ హామీ ఇచ్చారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# కొత్త పెన్షన్ల మంజూరు పై ప్రభుత్వం కీలక ప్రకటన ఈ సారి వీరికే, పంపిణీ ముహూర్తం

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది కొత్త పెన్షన్లు,ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల కోసం నిరీక్షిస్తున్న వారికి తీపి కబురు అందించింది.ఇప్పటికే వీటి కోసం దరఖాస్తు చేసుకొని ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి చూస్తున్న వారి సంఖ్య గణనీయంగా ఉంది. కాగా, బడ్జెట్ లో ఇప్పటి కే ప్రకటించిన రెండు లక్షల పెన్షన్ల తో పాటుగా రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం ముహూర్తం నిర్ణయించింది. దరఖాస్తులు అర్హతల పైనా నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో ప్రభుత్వం వీటికి సంబంధించి మరో ముఖ్య నిర్ణయంతో ముందుకు వెళ్తోంది.తెలంగాణలో కొత్త పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డుల కోసం వేచి చూస్తున్న లబ్దిదారులకు ప్రభుత్వం కీలక అప్డేట్ ఇచ్చింది. తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2 నుంచి రెండు లక్షల మందికి కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ ప్రకటించారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేయలేదని ఆరోపించారు. రాష్ట్రంలో నూతనంగా 2లక్షల మందికి పింఛన్లు మంజూరు కోసం బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయని పేర్కొన్నారు.

## సిద్దిపేట జిల్లాలో టిజి పిఎస్ సి డిపార్ట్మెంటల్ పరీక్ష కేంద్రం వద్ద 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ విధింపు:

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

సిద్దిపేట జిల్లాలో జరగనున్న టిజి పిఎస్ సి డిపార్ట్మెంటల్ పరీక్ష జరగనున్న నేపథ్యంలో, పరీక్ష కేంద్రం వద్ద శాంతిభద్రతల పరిరక్షణకు మరియు పరీక్ష ప్రశాంతంగా నిర్వహించేందుకు సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ 163 బిఎన్ ఎస్ ఎస్ 2023 సెక్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత బి ఎన్ ఎస్ఎస్ 2023 సెక్షన్ 163 ప్రకారం, జిల్లాలోని పరీక్షా కేంద్రాలు అయిన 1. కావేరీ యూనివర్సిటీ, గౌరారం గ్రామం, వర్గల్ మండలం పరీక్ష కేంద్రం చుట్టూ 500 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటాన్ని నిషేధించారు.
ఈ ఆంక్షలు పరీక్షలు జరిగే రోజుల్లో, 23.5.2026 నుండి 1.06.2026 వరకు, పరీక్ష జరిగే ప్రతిరోజూ



ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు అమలులో ఉంటాయి. పరీక్ష కేంద్ర పరిసరాల్లో కర్రలు, రాళ్లు, ఆయుధాలు లేదా ఇతర ప్రమాదకరమైన వస్తువులు కలిగి ఉండటం నేరం. అలాగే, ఎగ్జామినేషన్ మెటీరియల్‌కు సంబంధించిన నిషేధిత కాగితాలను తీసుకెళ్లడం పూర్తిగా నిషేధం. పరీక్షలు జరిగే సమయంలో పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను, ప్రింటింగ్ సెంటర్లు,నెట్ సెంటర్లు తప్పనిసరిగా మూసివేయాలని కమిషనర్ ఆదేశించారు.
ఈ ఉత్తర్వుల నుండి కింది వారికి మినహాయింపు ఉంటుంది:
విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు.
విధుల్లో ఉన్న సైనిక సిబ్బంది.
విద్యాశాఖకు చెందిన ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు.
అంత్యక్రియల ఊరేగింపులు.
విద్యార్థులు ఎటువంటి ఆందోళన చెందకుండా పరీక్షలు రాసేలా పోలీస్ స్టేషన్ల అధికారులు తగిన బందోబస్తు మరియు రక్షణ ఏర్పాట్లు చేయాలని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు.

## పంట వ్యర్థాలను కాల్చకండి రైతులకు విజ్ఞప్తి చేసిన

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ పర్యావరణ, ఆరోగ్య, భూసార పరిరక్షణకు సహకరించండి.వ్యవసాయదారులందరూ పంట కోతల అనంతరం పొలాల్లో మిగిలిపోయే వ్యర్థాలను నిప్పంటించడం వల్ల కలిగే నష్టాలను..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్ వడ్డేపల్లి హనుమంతు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా
పంట వ్యర్థాలు కాల్చడం వల్ల వెలువడే దట్టమైన పొగ,విష వాయువులు గాలిలో కలిసి రోడ్లపై ప్రయాణించే వాహనదారులకు దృశ్యమానత తగ్గి రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది,పర్యావరణ,ఆరోగ్య హాని విషపూరిత వాయువులు వాతావరణాన్ని కలుషితం చేసి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. శ్వాసకోశ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది అని పంటలకు నిప్పు వల్ల నేలలోని ముఖ్యమైన సూక్ష్మ జీవులు,పోషకాలు కాలిపోయి భూసారం తీవ్రంగా తగ్గిపోతుంది. దీని వల్ల దిగుబడులు పడిపోతాయి అని..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.
రైతులు పంట వ్యర్థాలను కాల్చకుండా,రోటవేటర్‌తో కలియదున్ని, డీకంపోజర్లు చల్లడం ద్వారా సేంద్రియ ఎరువుగా మార్చుకోవచ్చు. దీనికి ఒక ఎకరాకు కేవలం 300 రూపాయల ఖర్చు మాత్రమే అవుతుంది అని ఇది భూసారాన్ని పెంచి, దిగుబడిని వృద్ధి చేస్తుంది అని కావున రైతులందరూ పంట వ్యర్థాలను కాల్చకుండా, ప్రత్యామ్నాయ పద్ధతులు పాటించి పర్యావరణాన్ని, ప్రజల ఆరోగ్యాన్ని, భూసారాన్ని కాపాడాలని..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు కోరారు.

## పోక్సో బాధితులకు ఒకేచోట అన్ని సేవలు అందించడమే భరోసా కేంద్రం ముఖ్య ఉద్దేశం.

**ఉదయం న్యూస్ వనపర్తి.**

ప్రతి ఒక్కరూ శారీరక దారుఢ్యం మరియు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి.వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి.పోక్సో (గాజూగా) కేసుల బాధితులకు తదుపరి మానసిక క్షోభ కలగకుండా, వారి గోప్యతను కాపాడుతూ తగిన భద్రతను కల్పిస్తూ భరోసా కేంద్రాలు అండగా నిలుస్తున్నాయని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.గురువారం వనపర్తి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో డీఎస్పీ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన "భరోసా సెంటర్" మరియు ఏఆర్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జిమ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి, ఎల్ ఎస్ చాహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మహిళలకు భరోసా కల్పించడమే భరోసా కేంద్రాల ప్రధాన లక్ష్యమని తెలిపారు.హింస, వేధింపులు మరియు లైంగిక దాడులకు గురైన మహిళలు, పిల్లలకు తక్షణ సహాయం, రక్షణ అందించేందుకు తెలంగాణ పోలీస్ విభాగ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన 'భరోసా కేంద్రాలు' అద్భుతమైన ఫలితాలను ఇస్తున్నాయన్నారు. బాధితులకు ఒకే చోట అన్ని రకాల సేవలను అందించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా వీటిని విస్తరిస్తున్నట్లు తెలిపారు. మద్యం సేవించడం వల్లే అనేక వేధింపులు, సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొంటూ, ప్రజలు తమ అలవాట్లను మార్చుకుని మద్యం సేవనాన్ని తగ్గించాలని



సూచించారు.హెల్త్ ఈజ్ వెల్త్" అని పేర్కొంటూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని కోరారు. పాత భవనాలను పునరుద్ధరించి వినియోగించడం కూడా మంచి అలవాటని తెలిపారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక క్రీడా వారోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న క్రీడా కార్యక్రమాలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని అన్నారు.ఆరోగ్యంగా ఉండాలంటే శారీరక దారుఢ్యం ఎంతో అవసరమని తెలిపారు.నల్లచెరువు మినీ ట్యాంక్‌బండ్ వద్ద రెండు జిమ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.పోక్సో కేసుల బాధితులకు ఒకే చోట న్యాయ సహాయం, మానసిక భరోసా కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం 2018లో భరోసా కేంద్రాలను ప్రారంభించిందన్నారు.ఈ విధానం ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచిందని తెలిపారు.బాధితుల వివరాలను గోప్యంగా ఉంచుతూ వారికి అవసరమైన సహాయం అందించడం భరోసా కేంద్రాల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ సహకారంతో ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరూ శారీరక దారుఢ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు.పోలీసులు మరియు యువత జిమ్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా ఒకే వాతావరణంలో వైద్యం, చట్టపరమైన సహాయం, మానసిక కౌన్సెలింగ్ మరియు పునరావాసం కల్పిస్తున్నట్లు తెలిపారు.పోక్సో మరియు రేప్ కేసుల బాధితులకు తదుపరి మానసిక క్షోభ కలగకుండా, వారి గోప్యతను కాపాడుతూ తగిన భద్రతను భరోసా కేంద్రాలు చేకూరుస్తున్నాయన్నారు.తెలంగాణ పోలీస్ మహిళా భద్రత విభాగం ఐజి చారు సిన్హా నేతృత్వంలో రాష్ట్రంలో మహిళా భద్రతకు అత్యధిక ప్రాధాన్యత పోలీసు శాఖ కల్పిస్తుందని తెలిపారు.క్రికెట్ విజేతలకు బహుమతులు ప్రదానం
.అదేవిధంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక క్రీడా మరియు యువజన వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు.
ఈ టోర్నమెంట్‌లో పోలీస్ జట్టు విజేతగా నిలవగా, ఉపాధ్యాయుల జట్టు రన్నరప్‌గా నిలిచింది.అనంతరం పోలీసు సిబ్బందికి నూతన క్యాప్స్‌ను పంపిణీ చేశారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, అదనపు ఎస్పీ రాజేష్, ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, మీనా,డీఎస్పీలు బాలాజీ నాయక్, గిరి ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, ఇతర అధికారులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాతన గ్రామ ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కొరకు భూమి పూజ

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల రాతన గ్రామంలోని ఎస్సీ కాలనీ యందు భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కొరకు గురువారం రోజున ఎస్సీ కాలనీవాసులు ఘనంగా భూమిపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జై భీమ్ నినాదాలతో ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాలనీ నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ కల్పించిన హక్కుల వల్లే ఈరోజు మనం గౌరవంగా బతుకుతున్నామని ఆయన ఆశయాలను భావి తరాలకు తెలియజేసేందుకు,కాలనీలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని వారు తెలియజేశారు.ఇది కేవలం విగ్రహం కాదని మా ఆత్మ గౌరవానికి ప్రతీక అని ఎస్సీ కాలనీ వాసులు తెలియజేశారు.విగ్రహ నిర్మాణానికి కాలనీ యువకులు,దాతలు సహకరిస్తున్నారని,త్వరలోనే నిర్మాణం పూర్తి చేసి ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేలుగొమ్మ రంగన్న,మేలుగోమ్మ పాండురంగడు,మేలుగోమ్మ రంగస్వామి, మాజీ ఎంపీటీసీ మారెన్న మరియు ఎస్సీ కాలనీ వాసులు,యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో బాధితులకు ఒకేచోట అన్ని సేవలు అందించడమే భరోసా కేంద్రం ప్రధాన లక్ష్యం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు:

**ఉదయం న్యూస్ వనపర్తి**

ప్రతి ఒక్కరూ ఆరోగ్యం, శారీరక దారుఢ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి:తెలంగాణ భరోసా కేంద్రాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయి జోగులాంబ జోన్–7 డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్, ఐపీఎస్., బాధితులకు వైద్యం, కౌన్సెలింగ్, న్యాయ సహాయం ఒకేచోటే జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిమహిళా భద్రతకు తెలంగాణ పోలీసుశాఖ అత్యధిక ప్రాధాన్యం జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్., ప్రభుత్వ భవనంలోకి భరోసా కేంద్రం మార్పు బాధితులకు తక్షణ సహాయం, రక్షణ, కౌన్సెలింగ్ ఒకేచోటే తెలంగాణ భరోసా కేంద్రాలు దేశానికే ఆదర్శం జిల్లా ఎస్పీ ప్రత్యేక చొరవతో ప్రభుత్వ భవనంలోకి భరోసా కేంద్రం భరోసా కేంద్రం, జిమ్ ఘనంగా ప్రారంభం
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ భవనాల్లోనే కొనసాగాలనే లక్ష్యంతో, వనపర్తి జిల్లా కేంద్రంలో అద్దె భవనంలో కొనసాగుతున్న భరోసా కేంద్రాన్ని తెలంగాణ ఉమెన్స్ సేఫ్టీ వింగ్ డీజీపీ చారు సిన్హా, ఐపీఎస్., ఆదేశాల మేరకు, వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీమతి సునీత రెడ్డి, ఐపీఎస్., ప్రత్యేక చొరవతో ఉమెన్ సేఫ్టీవింగ్ మరియు కలెక్టర్ నిధుల ద్వారా వనపర్తి డీఎస్పీ కార్యాలయం పక్కన ఉన్న పోలీసు అధికారుల పాత నివాస భవనాన్ని పూర్తిగా మరమ్మత్తులు చేయించిన భరోసా కేంద్రాన్ని మరియు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మరియు వసంతి ఫౌండేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ అధినేత అజయ్ రాయుడు వారి సహకారంతో ఏర్పాటు చేసిన వ్యాయామశాల (జిమ్) ను తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ జిల్లెల చిన్నారెడ్డి గారు, వనపర్తి ఎమ్మెల్యే శ్రీ తూడి మేఘరెడ్డి గారు, జోగులాంబ జోన్–7 డీఐజీ శ్రీ ఎల్.ఎస్. చౌహాన్, ఐపీఎస్., వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గారు, జిల్లా ఎస్పీ శ్రీమతి సునీత రెడ్డి, ఐపీఎస్., అదనపు ఎస్పీ, రాజేష్ మీనా, ఐపీఎస్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు మాట్లాడుతూ.. మహిళలు మరియు చిన్నారులకు భద్రత, న్యాయం, మానసిక భరోసా కల్పించడమే భరోసా కేంద్రాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. పోక్సో, లైంగిక దాడులు, వేధింపుల కేసుల బాధితులకు తదుపరి మానసిక క్షోభ కలగకుండా, వారి గోప్యతను కాపాడుతూ తక్షణ సహాయం అందించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. బాధితులకు ఒకే చోట వైద్య సహాయం, చట్టపరమైన సేవలు, మానసిక కౌన్సెలింగ్, రక్షణ, పునరావాసం వంటి అన్ని సేవలు అందించే విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ కేంద్రాలను విస్తరిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ అలవాట్లను మార్చుకుని ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు."హెల్త్ ఈజ్ వెల్త్" అని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని పిలుపునిచ్చారు. పాత ప్రభుత్వ భవనాలను పునరుద్ధరించి వినియోగించడం మంచి పరిపాలనా విధానమని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ.. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక క్రీడా వారోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న క్రీడా కార్యక్రమాలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తున్నాయని అన్నారు. శారీరక దారుఢ్యం ఆరోగ్యానికి ఎంతో అవసరమని పేర్కొంటూ యువత వ్యాయామం, క్రీడలపై దృష్టి పెట్టాలని సూచించారు. నల్లచెరువు మినీ ట్యాంక్‌బండ్ వద్ద రెండు జిమ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్ గారు మాట్లాడుతూ .. పోక్సో కేసుల బాధితులకు ఒకే చోట న్యాయ సహాయం, మానసిక భరోసా, వైద్య సేవలు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం 2018లో భరోసా కేంద్రాలను ప్రారంభించిందన్నారు.తెలంగాణ భరోసా కేంద్రాలు ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకమన్నారు
ఈ విధానం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొంటూ, బాధితుల వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతూ వారికి అవసరమైన సహాయం అందించడం భరోసా కేంద్రాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. జిల్లా కలెక్టర్ సహకారంతో ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీసులు మరియు యువత శారీరక దారుఢ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ,...భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు ఒకే వేదికపై వైద్యం, చట్టపరమైన సహాయం, మానసిక కౌన్సెలింగ్, పునరావాస సేవలు అందుతున్నాయని తెలిపారు. దీంతో బాధితులు పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సమగ్ర సేవలు పొందగలుగుతున్నారని పేర్కొన్నారు.




## నిరుపేదలకు ఆపదలో ఆపద్బాంధవుడు... గిద్దలూరు బి.వి.ప్రతాపరెడ్డి..

**కొలిమిగుండ్ల మే 21 ఉదయం న్యూస్**



నంద్యాల జిల్లా సంజామల మండలంలోని గిద్దలూరు గ్రామంలో ఇవాళ శివశంకర్ అనే యువకుడు పలు అనారోగ్య కారణాలతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టిడిపి సీనియర్ నాయకుడు బివి. ప్రతాప్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని శివశంకర్ మృతదేహాన్ని పరిశీలించి నివాళులర్పించారు. బి వి ప్రతాప్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం దినకర్మల కోసం మృతుని తల్లి నారమ్మకు వివి ప్రతాపరెడ్డి 5000 రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బివి ప్రతాప్ రెడ్డి అంటే నిరుపేదలకు ఆపదలో ఆపద్బాంధవుడు అని గ్రామ ప్రజలు చెబుతుంటారు. గ్రామంలో ఎవరైనా నిరుపేదలు చనిపోతే తక్షణ సహాయం కింద వారికి 5000 రూపాయలను బివి ప్రతాపరెడ్డి అందజేస్తూ ఉంటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ గ్రామంలో ఉన్న ప్రజలను ఆదుకోవడమే తన లక్ష్యమని బివి ప్రతాప్ రెడ్డి అన్నారు.

## రైతులకు నాణ్యమైన ఎరువులను అందించాలి...ఏవో సురేష్ బాబు

**రాంపల్లి క్రాస్ రోడ్ నందు ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేసిన ఏవో.**



తుగ్గలి:ఉదయం న్యూస్: మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రాంపల్లి క్రాస్ రోడ్ నందు గల రంగస్వామి ఫర్టిలైజర్స్ షాపును తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఏవో షాపుల్లో నిల్వ ఉన్న యూరియా, డీఏపీ,కాంప్లెక్స్ ఎరువుల స్టాక్‌ను,స్టాక్ రిజిస్టర్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.రైతులకు ఎంఆర్పీ ధరకే మందులను అమ్మాలని,గడువు తీరిన ఎరువులు,పురుగు మందులు విక్రయించవద్దని ఆదేశించారు.ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని స్టాక్ వివరాలు బోర్డుపై ప్రతిరోజూ రాయాలని,నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని షాపు యజమానులను హెచ్చరించారు.నకిలీ ఎరువులు, విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు.మండలంలో ఫర్టిలైజర్ కొరత ఎక్కడా లేదని,ఈ నెలాఖరులో వేరుశనగ విత్తనాలను పంపిణీ చేస్తామని ఆయన తెలియజేశారు. రైతులందరూ కౌలు కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు,ఫర్టిలైజర్ షాపు యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్ అధికారాలకు అమెరికా సెనెట్ కళ్లెం



**ప్రపంచం అతలాకుతలం అవుతున్నా.. తనకేమీ పట్టనట్టు ట్రంప్ మహాశయుడు ఫిడేల్ వాయిస్తున్నాడు. యుద్ధం.. యుద్ధం అంటూ కలవరిస్తున్నారు. ఇరాన్‌పై దాడులు తప్పవని హెచ్చరిస్తున్నాడు. అయితే పశ్చిమాసియా యుద్ధానికి సంబంధించి తాజాగా తీవ్ర ఉత్కంఠ పరిణామాలు చకచకా చోటుచేసుకున్నాయి. ప్రస్తుతం తెరవెనక సాగుతున్న చర్చల్లో ఒప్పందం కుదరకుంటే... 2-3 రోజుల్లోనే.. లేదంటే వచ్చే వారం ఆరంభంలో తాము ఇరాన్‌పై దాడులతో విరుచుకుపడతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. దీంతో మరోమారు ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఇప్పటికే అమెరికా సహా అన్ని దేశాలు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నా ట్రంప్ మాత్రం పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇరాన్‌పై ఆయన దూకుడు ప్రవర్తనకు అమెరికా సెనెట్ కళ్ళెం వేసింది. అధ్యక్షుడి యుద్ధ అధికారాలను పరిమితం చేసే తీర్మానానికి తాజాగా ఆమోదం లభించింది. దీంతో అయినా ట్రంప్ దూకుడు ఆగతుందా అన్నది చూడాలి.**

ఇకపోతే ఇరాన్‌తో భారీస్థాయిలో చర్చలు జరుగుతున్నా యని, అవి సఫలమై.. మా దాడి ప్రణాళిక శాశ్వతంగా అటకెక్కుతుందని ఆశిస్తున్నా అంటూ ట్రంప్ తాజాగా వెల్లడించాక ఈ తీర్మనం వచ్చింది. టెహ్రాన్ చేతికి అణ్వాయు ధాలు దక్కకుండా ఉండే ఒప్పందం మాకు ఆమోదయో గ్యమవుతుందని శ్వేతసౌధంలో విలేకర్లతో మాట్లాడుతూ ట్రంప్ పేర్కొన్నారు. ఒకవేళ ఒప్పందం కుదరకపోతే ఇరాన్‌పై భారీ స్థాయిలో వెంటనే దాడులు చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని తమ అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. మంగళవారమే భారీ స్థాయిలో దాడులు జరపాలనుకున్నట్లు ట్రంప్ వెల్లడించారు. అయితే అరబ్ దేశాల నేతల విజ్ఞప్తి మేరకు చివరి నిమిషాల్లో ఆ ప్రణాళికను తాత్కాలికంగా పక్కనపెట్టాన న్నారు. టెహ్రాన్‌తో చర్చలు సీరియస్‌గా సాగుతున్నాయని, అందరికీ ఆమోదయోగ్యమైన ఒప్పందం కుదిరే అవకాశాలు ఉండటం వల్లే దాడుల నిర్ణయాన్ని ప్రస్తుతానికి ఉపసంహరిం చుకున్నామని తెలిపారు. ఈ క్రమంలో ట్రంప్ వ్యవహాఇర శైలి చూస్తుంటే ఆయన దేనికైనా తెగిస్తాడని అనుకోవాలి. ఇకపోతే ఇరాన్ కూడా గట్టిగానే సమాధ్యానం ఇస్తోంది. అమెరికా-ఇజ్రాయెల్ మళ్లీ దాడులు చేస్తే.. తాము యుద్ధరంగంలో కొత్త సాధనాలతో, సరికొత్త విధానాల్లో విరుచుకుపడతామని ఇరాన్ హెచ్చరించింది. తమను దిగ్బంధించడం, ఓడించడం ఎవరికీ సాధ్యం కాదని పేర్కొంది. టెహ్రాన్‌లోని వాలియాస్ స్క్వేర్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో ఆ దేశ సైన్యాధికారి బ్రిగేడియర్ జనరల్ మహమ్మద్ అక్రమీనియా ఈ వ్యాఖ్యలు చేశారు. తమ సాయుధ దళాలు గతంలో కంటే ఇప్పుడు మరింత బలంగా, సన్నద్ధంగా ఉన్నాయని ఇరాన్ పేర్కొంది. సైన్యం ట్రిగ్గర్‌పై వేలు పెట్టి సిద్ధంగా ఉందని హెచ్చరించింది.

అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహులను హతమారిస్తే.. 58 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.560 కోట్లు) బహుమతిగా ఇస్తామని ఇరాన్ త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు 'ఇస్లామిక్ రిపబ్లిక్ భద్రతా దళాల ప్రతిచర్య' పేరిట బిల్లును సిద్ధం చేస్తున్నట్లు ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ ఛైర్మన్ ఇబ్రహీమ్ అజీజ్ తెలిపారు. దీనిపై త్వరలోనే పార్లమెంటులో ఓటింగ్ నిర్వహిస్తామన్నారు. తమ దేశంలోని బరకాహ్ అణు విద్యుత్కేంద్రంపై ఇటీవల దాడి చేసిన డ్రోన్లు ఇరాక్ భూభాగం నుంచి దూసుకొచ్చాయని యూఏఈ రక్షణ శాఖ మంగళవారం వెల్లడించింది. ఇరాన్ మద్దతున్న షియా మిలీషియాలు వాటిని ప్రయోగించి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ ఇటీవల చేసిన దాడులు పర్యావరణానికి హానికరంగా మారి, జీవ వైవిధ్యాన్ని దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది.

ఇరాన్ ఆయిల్‌పై జరిగిన ఓ దాడితో సముద్ర జలాల్లోకి చమురు చేరి.. అలల ద్వారా పర్షియన్ గల్ఫ్‌లోని శిద్వార్ దీవిపైకి కొట్టుకొచ్చింది. అది జనావాసాల్లేని దీవి. వన్యప్రాణులు చాలానే ఉన్నాయి. చమురు వ్యాప్తితో వాటి మనుగడకు సమస్యలు తలెత్తుతున్నాయి. ఇవన్నీ ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నాయి. అమెరికా దూకుడు తగ్గకుంటే ప్రపంచంలో ఆర్థిక, ఆహార సంక్షోభం తీవ్రం కానుంది. ఇప్పటికే గల్ఫ్ దేశాలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నాయి. ఇది మరింత తీవ్రం అయ్యే ప్రమాదం ఉంటి. ఖతార్ లాంటి దేశాల్లో ఆహార కొరత తీవ్రంగా ఉంది. వారి వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో శాంతి చర్చలకు ప్రపంచ దేశాలు ఒత్తిడి చేయాల్సిన అవసరం ఉంది.

# ఆదిలాబాద్ జిల్లాలో జొన్న రైతుల ఆందోళన

## సకాలంలో కొనుగోళ్ల లేక రోజుకోచోట ధర్నాలు

**ఆదిలాబాద్, మే 20 :** గతకొన్నిరోజులులగా జొన్న రైతులు ఆందోళన చేస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. తాజాగా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో జొన్న పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా జొన్న కొనుగోలు చేసి వారం గడిచినా కూడా లోడింగ్ చేయకపోవడంతో వర్షానికి మొక్కజొన్న సంచులు తడిసిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. జొన్న పంట ఎకరానికి 20 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. తడిసిన ధాన్యాన్ని కూడా ఎటువంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఇదిలావుంటే ఆదిలాబాద్ జిల్లాలో జొన్న రైతులను వరుస కష్టాలు వెంటాడుతూనే ఉ న్నాయి. యాసంగిలో పండిన జొన్నల కొ నుగోళ్లను ప్రభుత్వం ఆలస్యంగా చేపట్టింది. దీంతో పక్షం రోజులుగా అమ్మకునేందుకు అవకాశం లేకుండా పోయింది. పొ లాల్లోనే జొన్నలను నిల్వచేసి రాత్రి, పగ లు కాపల ఉంటున్నారు. అదిలాబాద్ మార్కెట్ యార్డులో కొనుగోళ్లను ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించిన ఐదు రోజులవరకు కొనుగోళ్లు చేపట్టలేదు. దీంతో వర్షానికి పంట తడిసింది. ఆదిలాబాద్ జిల్లాలో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు న మోదవుతుండగా ఎండలు మండిపోతున్నాయి. షెడ్యూల్ ప్రకారం పంటను సేకరిస్తామని ప్రకటించిన అధికారులు కొనుగోళ్లను తరచూ వాయిదా వేస్తున్నారు. వా యిదా అనంతరం ఈ నెల 14న కొనుగోళ్లను ప్రారంభించిన పీఏసీఎస్ సిబ్బంది ఐదు రోజులపాటు కొనుగోలు చేసి తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. మార్కెట్ యార్డులో పంట నిల్వలు పేరుకపోవడంతో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తిరిగి కొనుగోళ్లను ఎప్పుడు ప్రారంభిస్తామని విషయం చెప్పకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో రైతుల వద్ద సేకరించిన జొన్న పంటను గోదాముల్లోకి తరలించడంలో జాప్యం జరుగుతున్నది. జొన్నల కొనుగోళ్లపై కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి అమ్మకాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెట్ యార్డుల్లో వేల క్వింటాళ్ల జొన్నలను కాంటా వేసి సంచుల్లో నింపిన లారీలు, హమాలీల కొరత కారణంగా గోదాముల్లోకి తరలించడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నది. రైతుల పంటను కాంటా చేసిన పీఏసీఎస్ సిబ్బంది వారికి కొనుగోళ్ల పత్రాలు ఇవ్వడం లేదు. సంచుల్లో నింపిన జొన్నలు లారీల్లో లోడ్ చేసిన తర్వాత వివరాల పత్రాలు ఇస్తామని అప్పటి వరకు ఉండాలని సూచిస్తున్నారు. దీంతో రైతులు వారం రోజులుగా మార్కెట్ యార్డులోని సంచుల వద్ద రాత్రి, పగలు కాపలా ఉ ంటున్నారు. రోజుకు ఎనిమిది లారీలు వస్తున్నాయని ఐదు వేల సంచులు మాత్రమే రవాణా చేస్తున్నారని రైతులు తెలిపారు. రెండు రోజులుగా మబ్బులతో కూడిన వాతావరణం ఉండడంతో ఎప్పుడు వర్షం పడుతుందో, పంట తడిసిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

# నేటి నుంచి సరస్వతి అంత్యపుష్కరాలు

## ఏర్పాట్లు పూర్తి చేశామన్న మంత్రి సురేఖ



**వరంగల్, మే 20 :** సరస్వతి అంత్య పుష్కరాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. ఈ పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు. బుధవారం వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారి ఆలయంలో కంచి పీఠాధిపతి విజయేంద్రస్వామితో కలిసి కొండ సురేఖ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయుం బయట మంత్రి కొండా సురేఖ విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంత్య పుష్కరాలకు రూ. 200 కోట్లకు పైగా నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని వివరించారు. రోజుకు ఒక స్వామీజీ స్నానంతో ఈ పుష్కరాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ పుష్కరాలు జరిగే ఈ పది రోజులు.. 10 మంది పీఠాధిపతులు వస్తారని వివరించారు. కాళేశ్వరంలో జరిగే ఈ సరస్వతి పుష్కరాల్లో ప్రతి రోజు సాయంత్రం గోదావరి హారతి ఇస్తారని చెప్పారు. లాగే ఈ పుష్కరాల సందర్భంగా పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశామని కొండా సురేఖ వివరించారు. ఈ పుష్కరాల సందర్భంగా భక్తులకు పెద్ద ఎత్తున సేవలందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఉ మ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని బాసర నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని భద్రాచలం వరకు దేవాలయాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. గురువారం నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని త్రివేణి సంగమం వద్ద సరస్వతి నది అంత్య పుష్కరాలు ప్రారంభం కానున్నాయి. మే 21 నుంచి జూన్ 1వ తేదీ వరకు మొత్తం 12 రోజుల పాటు ఈ అంత్య పుష్కరాలు జరుగనున్నాయి.

### ప్రభుత్వ రాయితీ పొందిన

# ఆస్పత్రులకు హెచ్చరిక

## పేదలకు ఉచిత వైద్యం అందించాల్సిందే : సుప్రీం

**న్యూఢిల్లీ, మే 20 :** సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ భూములను రాయితీ ధరలకు పొందిన ప్రైవేట్ ఆస్పత్రులు ఆర్థికంగా బలహీన వర్గాలకు తప్పనిసరిగా ఉచిత వైద్య సేవలు అందించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు ఢిల్లీ ప్రభుత్వానికి ప్రామాణిక కార్యాచరణ విధానం రూపొందించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఢిల్లీలోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఇచా రోగులకు ఉచిత చికిత్స అమలు విషయంలో కోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. గతంలో కోర్టు ఆదేశాలు ఉ న్నప్పటికీ 51 ఆస్పత్రుల్లో కేవలం నాలుగు ఆస్పత్రులే నిబంధనలు పాటిస్తున్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ప్రైవేట్ ఆస్పత్రులు తమ ఇన్‌పేషెంట్ విభాగంలో 10 శాతం, అవుట్‌పేషెంట్ విభాగంలో (క్షఖఆ) 25 శాతం వరకు ఉచిత చికిత్స అందించడం తప్పనిసరని మరోసారి స్పష్టం చేసింది. 2018లో ఇచ్చిన తీర్పును సమర్థవంతంగా అమలు చేయడానికి స్పష్టమైన ఘాక్షఖ రూపొందించాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. న్యాయస్థానం తీర్పును ఉల్లంఘించినట్లు తేలిన 51 ఆస్పత్రుల్లో మ్యాక్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, వేంకటేశ్వర, మూల్ చంద్ హాస్పిటల్స్ ఉన్నాయి. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించినట్లు తేలిన ఆస్పత్రులపై గతంలో ధిక్కరణ నోటీసులు జారీ చేసినట్లు వెల్లడైంది. ఈ అంశంపై ఢిల్లీ ప్రభుత్వం, సంబంధిత అధికారులు, ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. మే 23వ తేదీన ఢిల్లీ సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. 'యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ మూల్‌చంద్ ఖైరతీ రామ్ ట్రస్ట్' కేసులో జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్వీ అంజారియాతో కూడిన ధర్మాసనం ఈ కీలక ఆదేశాలు జారీ చేసింది.

# రాయలసీమలో తొలి గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్

## 11 నెలల రికార్డు టైమ్‌లో పూర్తి చేసిన ఎస్ఎఇఎల్

## త్వరగా పూర్తి చేయడంపై చంద్రబాబు ఎక్స్ వేదికగా ప్రశంసలు

**అమరావతి, మే 20 :** ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చే దిశగా ఏపీ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024' కింద తొలి భారీ ప్రాజెక్టు ఇప్పుడు పూర్తి అయ్యింది. రాయలసీమలో ఎస్ఎఇఎల్ సంస్థ ఏర్పాటు చేసిన 600 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. రికార్డు స్థాయిలో కేవలం 11 నెలల్లోనే నిర్మాణం పూర్తి చేసుకుని.. ఈ నెల 22న ప్రారంభం కానుంది. కాగా, ఈ ప్రాజెక్టు ఏపీ ప్రభుత్వానికి ప్రతిష్మాత్మక విజయంగా నిలిచింది. ఈ ప్రాజెక్టుపై స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమని సీఎం చంద్రబాబు అన్నారు. రూ.3 వేల కోట్ల పెట్టుబడితో నిర్మించి గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు రాష్ట్రంలో పెట్టుబడిదారుల విశ్వాసాన్ని, ప్రభుత్వ వేగవంతమైన నిర్ణయ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశ స్వచ్ఛ ఇంధన రాజధానిగా నిలబెట్టడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు నిర్మాణం పూర్తి కావడంపై మంత్రి లోకేశ్ స్పందించారు. రూ.3 వేల కోట్ల పెట్టుబడి, 600 మెగావాట్ల సామర్థ్యంతో రికార్డు స్థాయిలో ప్రాజెక్టు నిర్మించినట్లు మంత్రి తెలిపారు. కేవలం 11 నెలల్లో పూర్తి చేసినట్లు చెప్పుకొచ్చారు. ఘాంఇఒ భారీ సౌర విద్యుత్ ప్రాజెక్టు మే 22న రాయలసీమలో ప్రారంభం కానుందన్నారు. 'ఆంధ్రప్రదేశ్‌లో మేము కేవలం ప్రాజెక్టులకు శంకుస్థాపనలు మాత్రమే చేయము, రికార్డులనూ బద్దలు కొడతాం' అంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. కాగా, రాయలసీమలో ఏర్పాటు చేసిన ఈ మెగా సోలార్ ప్రాజెక్టుతో భారీ స్థాయిలో గ్రీన్ పవర్ ఉత్పత్తి జరగనుంది.



# కోనేరులో పడి ముగ్గురు చిన్నారులు మృతి

## జగిత్యాల జిల్లాలో తీవ్ర విషాదం

**జగిత్యాల, మే 20 :** జగిత్యాల జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మేడిపల్లి మండలం కొండాపూర్‌లో ముగ్గురు చిన్నారులు ప్రమాదవశాత్తూ మృతిచెందారు. శివగంగా ఆలయ కోనేరులో పడి ప్రాణాలు కోల్పోయారు. మృతిచెందిన చిన్నారులను మన్వీత్ (11), మనస్వి (9), షార్వింద్ (7)గా గుర్తించారు. ఈరోజు (బుధవారం) మధ్యాహ్న సమయంలో సరదాగా ఆడుకునేందుకు ఆల యం వద్దకు వెళ్లిన చిన్నారులు.. అనంతరం ఈత కొట్టేం దుకు కోనేరులో దిగారు. అయితే ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయారు. కాపాడాలంటూ కేకలు వేశారు. కొద్దిసేపటి తర్వాత ప్రమాదాన్ని గమనించిన స్థానికులు కోనేరులో నుంచి వారిని బయటకు తీశారు. ముగ్గురినీ హుటాహుటిన జగిత్యాల ప్రభుత్వ క్రిటికల్ కేర్ ఆస్పత్రికి తరలించారు. వారిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. భారతి-భూషణం దంపతుల పిల్లలు మన్వీత్, మనస్వి కాగా.. భార్గవి-శేఖర్ కుమారుడు షార్వింద్. చిన్నారుల మృతితో బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. మరోవైపు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ తప్పనిసరి

## ప్రత్యేక డ్రైవ్ చేపట్టిన రవాణాశాఖ

**హైదరాబాద్, మే 20 :** రాష్ట్రంలో పాఠశాలలు, విద్యాసంస్థలు జూన్‌లో పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు రవాణా శాఖ అధికారులు వెల్లడించారు. విద్యార్థులను రవాణా చేసే అన్ని విద్యాసంస్థల బస్సులు , ఇతర వాహనాలు తప్పనిసరిగా ఫిట్‌నెస్ సర్టిఫికేట్ కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ఫిట్‌నెస్ లేని వాహనాలు, అధిక సంఖ్యలో విద్యార్థులను ఎక్కించుకొని నడుపుతున్న వాహనాలు, భద్రతా ప్రమాణాలు పాటించని వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాలకు చెల్లుబాటు అయ్యే ఫిట్‌నెస్ సర్టిఫికేట్, పర్మిట్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ సర్టిఫికేట్ కచ్చితంగా ఉ ండాలని సూచించారు. వాహనాలలో అనుమతించిన సామర్థ్యానికి మించి విద్యార్థులను తరలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ , అనుభవం , ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఎక్సిటింగ్విషర్, ఎగ్జిట్ వంటి భద్రతా సౌకర్యాలు, విద్యార్థుల భద్రత కోసం అటెండర్‌ను నియమించాలన్నారు. ఫిట్‌నెస్ లేకుండా నడుస్తున్న వాహనాలు లేదా ఓవర్‌లోడ్ చేస్తున్న వాహనాలను వెంటనే సీజ్ చేస్తామన్నారు. అధిక సంఖ్యలో విద్యార్థులను ఎక్కించుకునే వాహనాలలో తమ పిల్లలను పంపవద్దని తల్లిదండ్రులకు రవాణా శాఖ సూచించింది.



# జనగణనలో కులగణనకు సుప్రీం ఓకే

## వ్యతిరేకిస్తూ వచ్చిన పిటిషన్లు తిరస్కరణ

**న్యూఢిల్లీ, మే 20 :** కులగణనపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. జనగణనలో కులాల లెక్కింపునకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం అనుమతి ఇచ్చింది. కులగణనను వ్యతిరేకిస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ధర్మాసనం కొట్టివేసింది. ఈ మేరకు బుధవారం జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించారు. సంక్షేమ పథకాల అమలుకు కులగణన తప్పనిసరి అని స్పష్టం చేసింది. కుల గణన ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని పేర్కొంది. ఈ అంశంలో కోర్టుల జోక్యం ఉ ండదని స్పష్టం చేసింది. జన గణన.. కుల ప్రాతిపదికన జరగాలా వద్దా అనేది విధానపరమైన నిర్ణయమని పేర్కొంది. వెనుకబడిన తరగతికి చెందిన వారు ఎంతమంది ఉ న్నారో ప్రభుత్వం తెలుసుకోవాల్సి ఉందని ఈ ధర్మాసనం వ్యాఖ్యానించింది. నగణన నుంచి కులగణనను మినహాయి ంచాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ఈ సందర్భంగా ధర్మాసనం తిరస్కరించింది. ఈ అంశం ప్రభుత్వ విధాన పరిధిలోకి వస్తుందని వివరించింది. అందులో న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేవని తెలిపింది. ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జయమల్యా బాగ్చీ, విపుల్ పంచోలీతో కూడిన ధర్మాసనం విచారించింది.

### టీడీపీ మహానాడులో

# 19 తీర్మానాలు

## తెలంగాణకు సంబంధించి రెండు తీర్మానాలు

## తీర్మానాల కమిటీ సభ్యుడు సోమిరెడ్డి వెల్లడి

**అమరావతి, మే 20 :** రెండు రోజుల పాటు నిర్వహించే మహానాడులో మొత్తం 19 తీర్మానాలు ప్రవేశపెట్టాలని తీర్మానాల కమిటీ నిర్ణయించిందని సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి తెలిపారు. వీటిలో తెలంగాణకు సంబంధించి రెండు తీర్మానాలు ఉంటాయన్నారు. తొలిసారిగా అండమాన్‌కు సంబంధించి ఒక తీర్మానం మహానాడులో ప్రవేశపెట్టనున్నట్లు పేర్కొన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మహానాడు తీర్మానాల కమిటీ సమావేశం ముగిసింది. ఈ సమావేశానికి తీర్మానాల కమిటీ సభ్యుడు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహా పలువురు సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలను తీసుకున్నట్లు సోమిరెడ్డి తెలిపారు. ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్.. టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన తర్వాత తొలిసారి నిర్వహిస్తున్న మహానాడు కావడంతో పార్టీ శ్రేణులకు ప్రతిష్టాత్మకంగా మారిందని అన్నారు. ఈ మేరకు మిగతావి ఏపీకి సంబంధించిన తీర్మానాలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ పార్టీపై విమర్శలు గుప్పించారు సోమిరెడ్డి. గత రెండేళ్లుగా ఏపీలో పౌరులందరూ స్వేచ్ఛగా జీవిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. విధ్వంసానికి మారుపేరుగా గొడ్డలి పార్టీ మారిందని సోమిరెడ్డి మండిపడ్డారు. రెండేళ్లుగా ఏపీ సాధించిన పెట్టుబడులు గతంలో ఎప్పుడూ రాలేదని కొనియాడారు. సీఎం చంద్రబాబు బ్రాండ్, లోకేశ్ కృషి, పవన్ తోడ్పాటు, కేంద్రం మద్దతుతో ఎన్నడూ లేని విధంగా పెట్టుబడులు సాధించామని పేర్కొన్నారు. నెల్లూరులో మహానాడు నిర్వహించలేకపోయామనే బాధ ఉన్నప్పటికీ.. పొదుపు చర్యల కోసం హైబ్రిడ్ విధానం తప్పలేదని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు.

# ఓలా ఎలక్ట్రిక్ ఆదాయం భారీగా తగ్గుముఖం



ప్రముఖ విద్యుత్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికానికి గానూ రూ.500 కోట్ల ఏకీకృత నికర నష్టాన్ని నమోదు చేసింది. అంతకుముందు ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.870 కోట్లతో పోలిస్తే 42.5% నష్టం తగ్గుముఖం పట్టింది. సమీక్షా త్రైమాసికంలో కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం రూ.265 కోట్లుగా నమోదైంది. గతేడాది ఇదే సమయంలో ఆదాయం రూ.611 కోట్లతో పోలిస్తే 56.62% తగ్గినట్లు ఓలా రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. పూర్తి ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.2,253 కోట్లు ఆదాయం ఆర్జించినట్లు తెలిపింది. క్యూ4లో ఏకీకృత స్థూల మార్జిన్ 38.5 శాతం కాగా.. పూర్తి ఆర్థిక సంవత్సరానికి 30.6 శాతంగా ఉందని ఓలా ఎలక్ట్రిక్ తెలిపింది. నాలుగో త్రైమాసికంలో 20,256 యూనిట్లను విక్రయించినట్లు తెలిపింది. మొత్తం త్రైమాసికానికి రూ.1,73,794 యూనిట్లు అమ్ముడైనట్లు పేర్కొంది. బుధవారం ట్రేడింగ్ సెషన్‌లో ఓలా ఎలక్ట్రిక్ షేరు విలువ ఒక శాతం పెరిగి రూ.36.94 వద్ద ముగిసింది.






## ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపాయి

**న్యూఢిల్లీ :** దేశీయ కరెన్సీ రూపాయి విలువ రోజురోజుకూ క్షీణిస్తున్న వేళ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాంకింగ్ వ్యవస్థలోకి నగదు లభ్యతను పెంచేందుకు 5 బిలియన్ డాలర్ల విలువైన డాలరు-రూపాయి బై, సెల్ స్వాప్ వేలాన్ని చేపట్టనుంది. మే 26న ఈ వేలం ప్రక్రియ నిర్వహించనున్నట్లు ఆర్‌బీఐ తెలిపింది. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితుల నేపథ్యంలో రూపాయి విలువ పతనమవుతున్న నేపథ్యంలో ఆర్‌బీఐ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత, మారుతున్న పరిస్థితుల్లో సమీక్షించాక మూడేళ్ల కాలపరిమితితో యూఎస్‌డీ/ఐఎన్ఆర్ బై/ సెల్ స్వాప్ వేలాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆర్‌బీఐ తన సర్క్యులర్‌లో పేర్కొంది. మార్కెట్‌లో నగదు లభ్యతను పెంచేందుకు ఆర్‌బీఐ ఎప్పటికప్పుడు బై/సెల్ స్వాప్ విధానాన్ని అనుసరిస్తుంటుంది. ఈ విధానంలో వాణిజ్య బ్యాంకులు తమ వద్ద ఉన్న డాలర్లను ఆర్‌బీఐకి విక్రయించి, దానికి సమానమైన రూపాయిలను పొందుతాయి. 3 ఏళ్ల గడువు ముగిసిన తర్వాత అదే మొత్తంలో డాలర్లను ముందే నిర్ణయించిన ప్రీమియం ధరతో తిరిగి కొనుగోలు చేయడానికి బ్యాంకులు ఒప్పందం చేసుకుంటాయి. ఈ వేలం ద్వారా బ్యాంకుల వద్ద రూపాయిల లభ్యత పెరగడమే కాకుండా, విదేశీ మారక నిల్వలు బలోపేతం అయ్యి, రూపాయి పతనం ఆగుతుంది. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితులు, ఇరాన్ యుద్ధ ప్రభావం, ముడిచమురు ధరల పెరుగుదల వల్ల రూపాయి విలువ రికార్డు స్థాయిలో బలహీనపడిన నేపథ్యంలో మరింత పడిపోకుండా ఈ స్వాప్ తోడ్పడుతుంది. కనీస బిడ్ సైజ్ 10 మిలియన్ డాలర్లుగా ఆర్‌బీఐ పేర్కొంది.



## లాభాల్లో స్టాక్ మార్కెట్ సూచీలు

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. చివరి గంటలో కోలుకున్నాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. దీంతో ఓ దశలో 600కు పైగా పాయింట్ల నష్టాలను చవిచూసిన నిఫ్టీ లాభాల్లో ముగియడం గమనార్హం. ఆసియా మార్కెట్‌లు చాలా వరకు నష్టాల్లో ముగియగా.. యూరోపియన్ మార్కెట్‌లు లాభాల్లో ప్రారంభమయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 74,806.49 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 75,200.85) నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 74,529.41 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివర్లో కోలుకుని 117.54 పాయింట్ల లాభంతో 75,318.39 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 41 పాయింట్ల లాభంతో 23,659 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 96.83గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, ట్రెంట్, ఇండిగో, యాక్సిస్ బ్యాంక్ షేర్లు లాభాల్లో ముగిశాయి. బీఈఎల్, టెక్ మహీంద్రా, ఎటెర్నల్, టాటా స్టీల్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 109 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 4491 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## హెచ్‌డీఎఫ్‌సీ ఉద్యోగులకు రెండు రోజుల వర్క్‌ఫ్రమ్ హోం

అంతర్జాతీయ ముడి చమురు సంక్షోభం నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ.. పొదుపు మంత్రం పాటించాలని, కార్పొరేట్ సంస్థలు వర్క్ ఫ్రం హోమ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ ఆ దిశగా అడుగులు వేస్తోంది. కస్టమర్లతో నేరుగా సంబంధం లేని వ్యాపార, కార్పొరేట్ బ్యాంకింగ్‌లకు సంబంధించిన ఉద్యోగులకు వారంలో రెండు రోజులు వర్క్ ఫ్రం హోం ప్రకటించింది. ఇది తక్షణమే అమల్లోకి వస్తుందని, నెల రోజుల పాటు ప్రయోగాత్మకంగా పరిశీలిస్తామని వెల్లడించింది. ఆ తర్వాత సంస్థ పనితీరును సమీక్షించి ఈ విధానం ముమ్మందు కొనసాగించాలా? లేదా? అనే నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. బ్యాంకులో అంతర్గత విభాగాలైన ట్రెజరీ ఆపరేషన్స్, బ్యాంకు లావాదేవీలు, డిజిటల్ బ్యాంకింగ్, హెచ్ఆర్ డిపార్ట్‌మెంట్, ఫైనాన్స్ అకౌంట్స్ వంటి ఉద్యోగులకు మాత్రమే ఈ వర్క్ ఫ్రం హోం వర్తిస్తుంది. బ్యాంకు కస్టమర్లతో నేరుగా సంబంధం ఉండే ఉద్యోగుల విధులు యథావిధిగా కొనసాగుతాయని హెచ్‌డీఎఫ్‌సీ తెలిపింది. వర్క్ ఫ్రం హోం వల్ల వినియోగదారులకు బ్యాంకు సేవల్లో ఎలాంటి అంతరాయం ఉండదని పేర్కొంది.

## ఉద్యోగుల తొలగింపునకు ఏఐ సాకు

### గూగుల్ డీప్‌మైండ్ సీఈవో


కృత్రిమ మేధ ప్రతి రంగంలోనూ విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోంది. టెక్ ప్రపంచంలో సంచలనాలు సృష్టిస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విస్తరణ వల్ల భవిష్యత్‌లో తీవ్ర ఉద్యోగ సంక్షోభం పొంచిఉందని పలువురు నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో ఏఐ వినియోగంపై గూగుల్ డీప్‌మైండ్ సీఈవో డెమిస్ హస్సాబిస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏఐని ఉత్పత్తి పెంచుకోవడానికి వాడుకోవాలే కానీ, ఉద్యోగుల తొలగింపు కోసం కాదని స్పష్టం చేశారు. సరైన ముందుచూపు లేకనే పలు టెక్ సంస్థలు వేలాదిమంది ఉద్యోగులను తొలగిస్తున్నారని వ్యాఖ్యానించారు. గూగుల్ గూగుల్ డీప్‌మైండ్ సీఈవో క్లిష్టమైన కోడింగ్‌లను అభివృద్ధి చేసే జెమిని 3.5 ఫ్లాష్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ఇలాంటి కొత్త మోడళ్లను అభివృద్ధి చేయడం అంటే కోడింగ్ చేసే ఉద్యోగుల అవసరం తగ్గుతుందని అర్థం కాదని అన్నారు. ఉద్యోగులను తొలగించడానికి చాలా టెక్ కంపెనీలు ఏఐని ఓ సాకుగా వాడుకుంటున్నాయేమోనని అనుమానం వ్యక్తం చేశారు. దీనిని 'ఏఐ వాషింగ్'గా అభివర్ణించారు. కేవలం ఉద్యోగుల సంఖ్యను తగ్గించడం ద్వారా ఖర్చులు ఆదా చేయడం కంటే.. తమకు ఉత్పాదకతే ముఖ్యమని పేర్కొన్నారు. కోడింగ్‌లో ఏఐ (టూ×) మరింత మెరుగైతే.. తన కంపెనీలోని ఇంజినీర్లతో మరిన్ని కొత్త ప్రాజెక్టులు చేయించే అవకాశం ఉంటుందని గూగుల్ డీప్‌మైండ్ సీఈవో పేర్కొన్నారు. ముందుచూపు లేకపోవడం వల్లే డెవలపర్‌ల స్థానంలో ఏఐని తీసుకురావాలని పలు కంపెనీలు ప్రయత్నిస్తున్నాయని అభిప్రాయం వ్యక్తంచేశారు.



## బంగ్లాదేశ్ చేతిలో పాక్ వైట్‌వాష్

**సిలెట్:** పాకిస్థాన్ టెస్టు జట్టుకు బంగ్లాదేశ్ షాక్ ఇచ్చింది. సిలెట్ వేదికగా జరిగిన రెండో టెస్టులో బంగ్లాదేశ్ 78 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను బంగ్లాదేశ్ 2-0తో క్లీన్‌స్వీప్ చేసింది. తొలి టెస్టులో పాక్ 104 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. 437 పరుగుల లక్ష్యఛేదనలో 316/7 ఓవర్‌నైట్ స్కోరుతో పాకిస్థాన్ ఐదో రోజును కొనసాగించి 358 రన్స్‌కు ఆలౌటైంది. 75 పరుగుల ఓవర్ స్కోరుతో బ్యాటింగ్‌కు దిగిన మహ్మద్ రిజ్వాన్ (94) పరుగులకు తొమ్మిదో వికెట్‌గా వెనుదిరిగాడు. తర్వాత ఒక్క రన్ కూడా చేయకుండానే పాక్ ఆలౌటైంది. ఎడమచేతివాటం స్పిన్నర్ తైజుల్ ఇస్లాం (6/120) పాక్ పతనాన్ని శాసించాడు. తాజా విజయంతో డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో బంగ్లాదేశ్ ఐదో స్థానానికి ఎగబాకింది. టీమ్ఇండియా ఆరో స్థానానికి పరిమితం కాగా.. పాకిస్థాన్ ఎనిమిదో ప్లేస్‌కు పడిపోయింది. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ టాప్-2లో ఉండగా.. సౌతాఫ్రికా, శ్రీలంక తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నాయి.

## ప్లే ఆఫ్స్ ముంగిట ఆర్సీబీ ఫ్యాన్స్‌కు గుడ్‌న్యూస్..



కీలకమైన ప్లే ఆఫ్స్ మ్యాచ్‌ల ముంగిట ఆర్సీబీ ఫ్యాన్స్‌కు శుభవార్త. గాయం కారణంగా నెలరోజుల పాటు ఐపీఎల్ మ్యాచ్‌లకు దూరమైన బెంగళూరు ఓపెనర్ ఫిల్ సాల్ట్ ఈ వారం చివర్లో భారత్‌కు రానున్నాడని సమాచారం. ఏప్రిల్ 18న దిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో బౌండరీని ఆపే ప్రయత్నంలో సాల్ట్ ఎడమ చేతి వేలికి గాయమైంది. దీంతో మైదానాన్ని వీడిన అతను తర్వాత మూడు మ్యాచ్‌ల్లో బెంచ్‌కే పరిమితమయ్యాడు. గాయానికి సంబంధించి టెస్టు కోసం సాల్ట్ మే మొదటివారంలో యూకే వెళ్లాడు. స్కానింగ్ తర్వాత అది తీవ్రమైన గాయం కాదని తేలింది. దీంతో భారత్‌కు వచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. మే 22న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరగనున్న ఆర్సీబీ చివరి లీగ్ మ్యాచ్‌కు ఫిల్ సాల్ట్ అందుబాటులో ఉంటాడా? లేదా? అనే దానిపై ఇంకా స్పష్టత లేదు. ఆర్సీబీ 13 మ్యాచ్‌ల్లో 18 పాయింట్లతో ఇప్పటికే ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించింది. ఓపెనర్‌గా దూకుడైన ఆటతీరుతో ఫిల్ సాల్ట్ పరుగులు రాబడతాడు. విరాట్ కోహ్లీతో కలిసి ఆర్సీబీకి శుభారంభాలను అందించాడు. ఈ సీజన్‌లో ఆరు మ్యాచ్‌లు ఆడి 168.33 స్ట్రైక్‌రేట్‌తో 202 పరుగులు చేశాడు. ఇందులో రెండు అర్ధ సెంచరీలున్నాయి. ఒక మ్యాచ్‌లో 46 పరుగులకు ఔటై హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నాడు.

## నా విజయానికి రాజ్ కుమార్ శర్మనే కీలక కారణం



ఐపీఎల్ లో విరాట్ కోహ్లీ తనదైన శైలిలో దూసుకెళ్తోన్నాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. ఐపీఎల్ 2025 విజయాలను పునరావృతం చేయాలనే లక్ష్యంతో, ఆర్‌సీబీకి కోహ్లీ అద్భుతమైన ఆరంభాన్ని అందించాడు. తాజాగా తన చిన్నప్పటి కోచ్ రాజ్ కుమార్ శర్మను కలిశాడు విరాట్ కోహ్లీ. ఆయన పాదాలను తాకి ఆశీర్వాదాన్ని తీసుకున్నాడు. ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపాడు. తన విజయానికి ఆయనే కీలక కారణమని కోహ్లీ స్పష్టం చేశారు. తాను ఈ స్థాయికి చేరుకోవడంలో రాజ్ కుమార్ శర్మ కష్టం ఎంతో ఉందని పేర్కొన్నాడు. దశాబ్దాలపాటు రాజ్ కుమార్ తో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నాడు విరాట్ కోహ్లీ. "రాజ్‌కుమార్ శర్మ సార్ నన్ను ఎనిమిదేళ్ల వయస్సు నుండి చూస్తున్నారు, అప్పటి నుండి నేను ఆయన అకాడమీలో శిక్షణ పొందాను. ఆట గురించి నాకు తెలిసిన ప్రతిదీ, బ్యాటింగ్ టెక్నిక్స్ అన్నీ ఆయనే నేర్పించారు అని వ్యాఖ్యానించారు.



# కోల్‌కతా నైట్‌రైడర్స్ ప్లేఆఫ్స్ ఆశలు సజీవం



### ముంబయిపై విజయం

**కోల్‌కతా:** ముంబయితో జరిగిన కీలక మ్యాచ్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ 4 వికెట్ల తేడాతో నెగ్గింది. దీంతో రహానె సేన ప్లే ఆఫ్స్ ఆశలు సజీవంగా ఉంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన ముంబయి నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 147 పరుగులకే పరిమితం అయింది. ఆ జట్టులో కార్బిన్ బోష్ (32: 18 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) టాప్ స్కోరర్. అనంతరం 148 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతా 18.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మనీష్ పాండే (45: 33 బంతుల్లో 6 ఫోర్లు), పావెల్ (40: 30 బం తుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించారు. స్వల్ప లక్ష్యమే అయి నప్పటికీ పరుగులు తీయడంలో కోల్‌కతా బ్యాటర్లు కష్టపడ్డారు. ముంబయి బౌలర్లలో బోష్ 3, దీపక్ చాహర్, బుమ్రా, ఘజన్ ఫర్ ఒక్కో వికెట్ తీశారు. కోల్‌కతాకు ఇది ఆరో విజయం కాగా, ముంబయికి ఇది తొమ్మిదో ఓటమి. 6 విజయాలు, 13 పాయింట్లతో కోల్‌కతా పాయింట్ల పట్టికలో 8 నుంచి ఆరో స్థానానికి చేరింది. కోల్‌కతాకు ఇంకో మ్యాచ్ మిగిలి ఉంది. మే 24న ఆ జట్టు దిల్లీ క్యాపిటల్స్‌తో తలపడనుంది.

# 'ఆకాశ్.. ఇప్పుడు ఆ చీటీ ఎక్కడ?'



### సునీల్ గావస్కర్

రాజస్థాన్ రాయల్స్‌తో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో లఖ్‌నవూ ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో ఎల్ఎస్‌జీ పేసర్ మూడు ఓవర్లు వేసి 54 పరుగులు ఇచ్చి ఒక వికెట్ మాత్రమే పడగొట్టాడు. అయితే, ఇదే బౌలర్ చెన్నై సూపర్ కింగ్స్‌తో మ్యాచ్‌లో అదరగొట్టాడు. (3/26)తో తన స్పెల్‌ను ముగించాడు. ఆ మ్యాచ్‌లో రుతురాజ్ గైక్వాడ్, సంజు శాంసన్‌ను ఔట్ చేసిన ఆనందంలో ఆకాశ్ ప్రదర్శించిన హావభావాలు అందరి దృష్టిని ఆకర్షించాయి. తన జేబులోంచి ఓ చీటీని తీసి బ్యాటర్లకు చూపిస్తూ సెలబ్రేషన్స్ చేసుకున్నాడు. ఆ చీటీపై 'అక్కీ ఆన్ ఫైర్.. ఆకాశ్‌కు టీ20 మ్యాచ్‌లో వికెట్లు ఎలా తీయాలో తెలుసు' అని రాసి ఉంది. రాజస్థాన్‌తో మ్యాచ్‌లో ఆకాశ్ బౌలింగ్‌లో బ్యాటర్లు ఎడాపెడా బౌండరీలు బాదారు. దీంతో సునీల్ గావస్కర్ కామెంటేటరీ చేస్తున్న సమయంలో ఆ బౌలర్ సెలబ్రేషన్స్‌ను ఎగతాళి చేశాడు. 'ఆకాశ్.. ఇప్పుడు ఆ చీటీ ఎక్కడ ఉంది? జేబులోనే ఉంది కదా? ఒక ఓవర్‌కు ఆరు బంతులు ఉంటాయి. అందులో బహుశా మీకు ఒక్క బంతికి మాత్రమే వికెట్ దొరకవచ్చు. మిగిలిన ఐదు బంతుల్లో బౌండరీలు వస్తాయి. ఇతను 17 బంతుల్లోనే 48 పరుగులు సమర్పించుకున్నాడు" అని గావస్కర్ పేర్కొన్నాడు. ఐపీఎల్‌లో ఆటగాళ్లు తమ జేబులోంచి నోట్ తీసి సంబరాలు చేసుకునే ట్రెండ్‌ని సన్‌రైజర్స్ బ్యాటర్ అభిషేక్ శర్మ మొదలుపెట్టాడు. ఈ సీజన్‌లో సీఎస్కే ఆటగాడు ఉర్విల్ పటేల్, ముంబయి బౌలర్ రఘుశర్మ ఇదేవిధంగా సంబరాలు చేసుకుని వార్తల్లో నిలిచారు. ఈ స్టైల్‌లో సెలబ్రేషన్స్ చేసుకోవడాన్ని డేల్ స్టెయిన్, అంబటి రాయుడు, మిచెల్ మెక్‌క్లెనగన్ వంటి మాజీ క్రికెటర్స్ తప్పుబట్టారు.




## పింక్ చీరలో అను అందాల విందు


తెలుగు ప్రేక్షకులకు అను ఇమాన్యుయల్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. నాని హీరోగా నటించిన 'మజ్ను' సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన ఈమె తొలి సినిమాతోనే మంచి విజయం మరియు గుర్తింపును సొంతం చేసుకుంది. ఆ తర్వాత వరుసగా స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు దక్కించుకున్నప్పటికీ ఆశించిన స్థాయిలో విజయాలు మాత్రం అందుకోలేకపోయింది. దీంతో క్రమంగా ఈ బ్యూటీ క్రేజ్ తగ్గుతూ వచ్చింది. తెలుగుతో పాటు తమిళంలో కూడా అను ఇమాన్యుయల్ తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. కార్తీ హీరోగా తెరకెక్కిన 'జపాన్' చిత్రంలో హీరోయిన్‌గా నటించినప్పటికీ ఆ సినిమా కూడా ఆమెకు ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేకపోయింది. అయితే సినిమాల్లో తన అందాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ బ్యూటీ సోషల్ మీడియాలో కూడా అదే స్థాయిలో అభిమానులను అలరిస్తూ ఉంటుంది. తాజాగా అను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో కొన్ని ఫోటోలను పంచుకుంది. ఆ ఫోటోల్లో ఆమె పింక్ చీర కట్టుకుని, అందుకు తగిన బ్లౌజ్ ధరించి ఆకట్టుకునే స్టైల్‌లో కనిపించింది. మెడలో హారం, చేతికి ఉంగరాలు, చెవులకు చెవిపోగులు ధరించిన అను, తన జుట్టును అందంగా ముందుకు వదిలి స్టైలిష్‌గా ఫోజులు ఇచ్చింది. ముఖ్యంగా ఈ ఫోటోల్లో ఆమె ముద్దుగా కనిపించే అందమైన హావభావాలు అభిమానులను బాగా ఆకట్టుకుంటుండటంతో, ప్రస్తుతం ఈ పిక్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## బాలకృష్ణ మూవీలో మంచు మనోజ్

'వీర సింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత బాలయ్య, గోపీచంద్ మలినేని కలయికలో తెరకెక్కుతోన్న ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో నటుడు మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా పంచుకున్న దర్శకుడు, మనోజ్ పోషించబోయే పాత్ర ఎంతో పవర్‌ఫుల్‌గా ఉండబోతోందని, థియేటర్లలో ఆ మ్యాజిక్‌ను ప్రేక్షకులు ఎప్పుడు చూస్తారా అని తాను ఎంతగానో ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు. కాగా ఈ సినిమాలో మనోజ్ ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. గతంలో 'ఊ..కొడతారా ఉలిక్కిపడతారా' చిత్రంలో కలిసి నటించిన బాలకృష్ణ, మంచు మనోజ్ మళ్లీ కలిసి నటిస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ భారీ బ్జడెట్ మూవీలో బాలకృష్ణ ద్విపాత్రాభినయం చేస్తుండటం విశేషం. ఇందులో బాలయ్య సరసన కథానాయికగా నయనతార నటిస్తున్నారు. 'సింహా', 'శ్రీరామరాజ్యం', 'జైసింహా' వంటి ఘనవిజయాల తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న నాలుగో చిత్రం ఇది కావడంతో ఈ జంట మరోసారి బాక్సాఫీస్ వద్ద మేజిక్ రిపీట్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. ఎస్.ఎస్. తమన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తుండగా.. వృద్ధి సినిమాస్ ఈ సినిమాను నిర్మిస్తుంది.




## తారక్‌కు అభినందనల వెల్లువ



మే20న ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో సందడి నెలకొంది. ఇప్పటికే ఎన్నో రోజుల ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ.. ప్రశాంత్‌నీల్ 'డ్రాగన్' గ్లింప్స్‌తో ఫుల్ ట్రీట్ ఇచ్చారు. మరోవైపు ఎన్టీఆర్– త్రివిక్రమ్ కాంబోలో రానున్న 'గాడ్ ఆఫ్ వార్'గా ప్రచారంలో ఉన్న సినిమాకు సంబంధించి నాగవంశీ అప్‌డేట్ ఇచ్చారు. త్వరలోనే షూటింగ్ సెట్‌లో కలుద్దామంటూ ఆయన విషెస్ చెప్పారు. దీంతో ఈ సినిమా చిత్రీకరణ త్వరలోనే ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఇక అభిమానులు, సెలబ్రిటీలు తారక్‌కు శుభాకాంక్షలు చెబుతూ ఫొటోలు పంచుకుంటున్నారు. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు. ఒక గొప్ప వారసత్వాన్ని నిలబెట్టుకోవడం అంత సులభం కాదు. కానీ మీరు దానిని ఎంతో గౌరవంతో, వినయంతో, అసాధారణమైన ప్రతిభతో ముందుకు తీసుకెళ్తున్నారు. మీ వ్యక్తిత్వం ఎంత గొప్పదో చెప్పడానికి అదే నిదర్శనం. 'డ్రాగన్' గ్లింప్స్ అద్భుతమైన మాస్ విందులా ఉంది. మీరు ఇలాగే కోట్ల మంది హృదయాల్లో ఉంటూ బాక్సాఫీస్‌ను ఒక నిజమైన బాద్‌షాగా ఏలాలని కోరుకుంటున్నాన అంటూ శ్రీను వైట్ల పోస్ట్ చేశారు. హ్యాపీ బర్త్‌డే డియర్ తారక్. హద్దులు దాటి కీర్తిని సొంతం చేసుకున్న ఓ శక్తి ఇప్పుడు మరో గొప్ప ప్రపంచంతో మీ ముందుకు వస్తోంది. డ్రాగన్ గ్లింప్స్ అదిరిపోయింది అంటూ గోపీచంద్ మలినేని శుభాకాంక్షలు తెలిపారు. నాకెంతో ఇష్టమైన వ్యక్తి. నేను అభిమానించే నా హీరో ఎన్టీఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు. లవ్ యూ కన్నా.. అంటూ నటి ఖుష్బూ విషెష్ చెప్పారు. హ్యాపీ బర్త్‌డే తారక్. నువ్వు ఆనందంగా ఉండాలని ఎన్నో మధురమైన జ్ఞాపకాలను సొంతం చేసుకోవాలని కోరుకుంటున్నా. డ్రాగన్ గ్లింప్స్ అద్భుతంగా ఉంది అంటూ నారా రోహిత్ ఆనందం పంచుకున్నారు. పవర్‌హౌస్, నా రావణ.. తారక్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు. మీరు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాను. 'డ్రాగన్' గ్లింప్స్ చాలా బాగుంది. మీ డ్యాషింగ్ లుక్ నాకు బాగా నచ్చింది. కచ్చితంగా చాలా పెద్ద హిట్ అవుతుందని బాబీ శుభాకాంక్షలు తెలిపారు.

## జ్ఞాపకాల కోసమే ఈ సినీ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాను : మమిత బైజు

మలయాళ ముద్దుగుమ్మ మమిత బైజు 'ప్రేమలు' సినిమాతో ఓవర్ నైట్ స్టార్‌గా మారిపోయింది. ఆ క్యూట్ లవ్ స్టోరీ తెచ్చిన క్రేజ్‌తో కోలీవుడ్, టాలీవుడ్‌లలో వరుస ఆఫర్లు అందుకుంటూ ప్రస్తుతం ట్రెండింగ్ హీరోయిన్‌గా దూసుకుపోతోంది. ఇటీవల విడుదలైన 'డ్యూడ్' మూవీతో మరో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న ఈ భామ.. ప్రస్తుతం చేతినిండా ప్రాజెక్ట్స్‌తో ఫుల్ బిజీగా గడుపుతోంది. కోలీవుడ్ స్టార్ విజయ్ నటిస్తున్న చివరి చిత్రం 'జననాయగన్' లో మమిత ఒక కీలక పాత్రలో కనిపించనుంది. దీనితో పాటు, 'ప్రేమలు' సినిమాలో తనతో పాటు నటించిన సంగీత్ ప్రతాప్‌తో మరోసారి జోడీ కట్టబోతోంది. అలాగే అశోక్ సెల్వన్ సరసన 'ఇరండు విధానం' అనే చిత్రంలో కూడా నటిస్తోంది. ఇవే కాకుండా, స్టార్ హీరో సూర్య కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'విశ్వనాథ్ అండ్ సన్స్' అనే మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌లో కూడా మమిత బైజు హీరోయిన్‌గా కనిపించనుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మమిత తన కెరీర్ , వ్యక్తిగత ఆలోచనలపై కొన్ని ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. "సినిమాలు కేవలం డబ్బు, పేరు కోసం కాకుండా.. అభిమానుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయేలా ఉండాలన్నదే నా ప్రధాన లక్ష్యం. సినిమాల ద్వారా లభించే ఆ ప్రేమతోనే ఒక చక్కటి కుటుంబాన్ని, బంధాన్ని ఏర్పరచుకోవాలని ఆశపడుతున్నాను. ఎప్పుడో ఒకరోజు భవిష్యత్తులో వెనక్కి తిరిగి చూసుకున్నప్పుడు, నేను గడిపిన కాలం, నా సినిమా ప్రయాణం నాకు ఎనలేని ఆనందాన్ని ఇవ్వాలి. అలాంటి మధురమైన జ్ఞాపకాల కోసమే నేను ఈ సినీ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాను" అని చెప్పుకొచ్చింది. మమిత చేసిన ఈ క్లాసిక్ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, ఆమె ఆలోచనా విధానాన్ని చూసి అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు.



## దురంధర్–2పై హైకోర్టులో వ్యాజ్యం

బాక్సాఫీసు వద్ద రికార్డు సృష్టించిన 'ధురంధర్ 2' కు ఇప్పుడు ఓ చిక్కు ఎదురైంది. ఈ సినిమాలో సాయుధ దళాల కార్యకలాపాల వివరాలను బహిర్గతం చేశారని, దీనివల్ల దేశ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందంటూ దిల్లీ హైకోర్టులో పిల్ దాఖలైంది. సశస్త్ర సీమా బల్ లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న దీపక్ కుమార్ ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. దీనిపై బుధవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఆ సినిమా కల్పిత కథ కావచ్చని, కానీ భద్రతాదళ సిబ్బంది లేవనెత్తిన ఆందోళనలనూ విస్మరించలేమని వ్యాఖ్యానించింది. ఈ ఆరోపణలపై విచారణ జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ని ఆదేశించింది. ఈ సినిమా స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన సంగతి తెలిసిందే. రణ్‌వీర్ సింగ్ హీరోగా దర్శకుడు ఆదిత్యధర్ తెరకెక్కించిన ఈ చిత్రం మార్చిలో విడుదలై, రూ.1800 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. విదేశాల్లో ఇప్పటికే 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ మూవీ.. భారత్‌లో జూన్ 5 నుంచి ఓటీటీ 'జియో హాట్‌స్టార్'లో స్ట్రీమింగ్ కానుంది. జూన్ 4న రాత్రి 7గంటలకు డిజిటల్ ప్రీమియర్ ఉండనుంది.




## ఓటిటిలోకి సతీ లీలావతి



మెగా కోడలు లావణ్య త్రిపాఠి కొణిదెల వివాహం తర్వాత వెండితెరపై నటించిన సరికొత్త రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రం సతీ లీలావతి. మలయాళ నటుడు దేవ్ మోహన్ హీరోగా, 'భీమిలి కబడ్డీ జట్టు'వంటి చిత్రాల ఫేమ్ డైరెక్టర్ తాతినేని సత్య దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మే 8న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలైంది. అయితే బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను మెప్పించలేకపోవడంతో, థియేట్రికల్ రన్ చాలా త్వరగానే ముగిసిపోయింది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ఎవరూ ఊహించని విధంగా కేవలం 12 రోజుల వ్యవధిలోనే ఈ సినిమాను ఓటీటీ వేదికగా డిజిటల్ స్ట్రీమింగ్‌లోకి తీసుకువచ్చింది. మెగా ఫ్యామిలీకి చెందిన ఒక నటి నటించిన సినిమా ఇంత తక్కువ సమయంలో ఓటీటీ బాట పట్టడం టాలీవుడ్‌లో ఇదే మొదటిసారి కావడం విశేషం. ప్రముఖ డిజిటల్ ఎ÷–లాట్‌ఫామ్‌లు 'సన్ నెక్ట్స్' తో పాటు జియో హాట్‌స్టార్‌లు ఈ చిత్ర డిజిటల్ హక్కులను సొంతం చేసుకోగా, మే 20 నుంచే తెలుగుతో పాటు తమిళ భాషల్లోనూ ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.